
# సర్వ శిక్షా అభియాన్

## IRI పాఠాలు - ఉపాధ్యాయ మార్గదర్శిని-

## III,IV,V – తరగతులకు

## ఆగష్టు-2014 నుండి మార్చి-2015 వరకు



విద్య మా హక్కు
సర్వ శిక్షా అభియాన్
అందరూ చదవాలి - అందరూ ఎదగాలి

Distance Education Programme
Sarva Shikha Abhiyan, A.P.,
Hyderabad

*ఈ కరదీపిక రూపకల్పనలో పాల్గొన్నవారు*

1. శ్రీ. కె.వి. శ్యామసుందరాచార్యులు, యస్.ఆర్.జి. జెడ్పి.హెచ్.ఎస్, తొర్రూరు, వరంగల్.
2. శ్రీ. కె. శ్రీధరాచార్యులు,యస్.ఆర్.జి., రంగాయపల్లి,తూప్రాన్ (మం),మెదక్ జిల్లా
3. శ్రీ. కె.దాలి నాయుడు, యస్.ఆర్.జి. జెడ్పి.హెచ్.ఎస్.బడంగి విజయనగరం జిల్లా
4. శ్రీ. రామాంజనేయులు, యస్.ఆర్.జి. అనంతపురం జిల్లా
5. శ్రీ. కె.ఇ.వి. కృష్ణమూర్తి, యస్.ఆర్.జి, ఆత్రేయ పురం(మం)తూ.గో.జిల్లా
6. శ్రీ. కె. శ్రీనివాస రావు, యస్.ఆర్.జి,క్రోసూర్ (మం), గుంటూరు జిల్లా.
7. శ్రీ. వి. ప్రశాంత్ కుమార్, యస్.ఆర్.జి, శాకారం, వర్గల్(మం), మెదక్ జిల్లా
8. శ్రీ.సి.హెచ్.కేశవ్, యస్.ఆర్.జి, పిఎస్,వట్టిపల్లి, మర్రిగూడ (మం), నల్గొండ జిల్లా
9. శ్రీ. యస్. శ్రీధర్ రెడ్డి,యస్.ఆర్.జి,జెడ్పిఎస్.ఎస్.కడ్తల్, ఆదిలాబాద్ జిల్లా
10. శ్రీమతి.సులోచన, పర్యవేక్షకురాలు, దూరవిద్యావిభాగం, ఎస్.ఎస్.ఎ. హైదరాబాద్.
11. శ్రీమతి. ఆర్. సురేఖ,దూరవిద్యా సహాయ కోఆర్డినేటర్, ఎస్.ఎస్.ఎ, హైదరాబాద్. ఆం.ప్ర.
12. శ్రీమతి. జె.జయశ్రీ. డాటాప్రాసెసింగ్ ఆఫీసర్, ఎస్.ఎస్.ఎ. హైదరాబాద్. ఆం.ప్ర.

విషయ నిపుణులు

*శ్రీ. బి.ఇ. చక్రవర్తి, ఉపన్యాసకులు,*
*దృశ్యశ్రవణ విద్యావికాస కేంద్రం (యస్.ఐ. ఇ.టి), రామంతాపూర్,హైదరాబాద్.*

*ఎడిటింగ్ మరియు సమన్వయం*

శ్రీ. అనంతాచారి
దూరవిద్యా కో ఆర్డినేటర్
సర్వశిక్షా అభియాన్, ఆంధ్రప్రదేశ్,హైదరాబాద్

సలహాదారులు

శ్రీమతి. ఎమ్. వసుంధర
అదనపు రాష్ట్రప్రాజెక్టు సంచాలకులు
సర్వశిక్షా అభియాన్, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్
శ్రీ.బి.విజయరావు
సర్వశిక్షా అభియాన్, హైదరాబాద్

ముఖ్య సలహాదారులు

*శ్రీమతి.వి. ఉషారాణి*
*ఐ.ఎ.యస్*
*రాష్ట్రప్రాజెక్టుసంచాలకులు,*
సర్వశిక్షా అభియాన్, ఆంధ్రప్రదేశ్,హైదరాబాద్

# రాష్ట్ర ప్రాజెక్టు సంచాలకుల సందేశం

నాణ్యత కలిగిన విద్యను పిల్లలకు అందించే దృక్పథంతో సర్వశిక్షా అభియాన్ అనేక కార్యక్రమాలను చేపడుతున్నది. అందులో భాగంగా "విందాం- నేర్చుకుందాం" రేడియో పాఠాలను తయారు చేసి రేడియో మాధ్యమం ద్వారా ప్రసారాలు చేయటం జరుగుతున్నది. రేడియో పాఠాల ద్వారా విద్యార్థుల సృజనాత్మకతతో పాటు మానసిక ఉల్లాసం కలిగించబడుతుంది అనటం నిస్సందేహం. అదే విధంగా రేడియో పాఠాలు మార్పును దృష్టిలో పెట్టుకొని వినూత్న రీతిలో గత 2 సంవత్సరముల నుండి ఇంటరాక్టివ్ రేడియో ఇన్‌స్ట్రక్షన్స్ (IRI) కార్యక్రమాలను తయారు చేసి ప్రతి సోమ బుధ మరియు గురువారాలలో ప్రసారం చేయడం జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో పిల్లలు చురుకుగా పాల్గొనేటట్లు చేస్తూ ఆటలు, పాటల ద్వారా వారి సామర్థ్యాన్ని పెంపొందించే విధంగా తయారు చేయటం జరిగింది. రేడియో ద్వారా ఉపాధ్యాయులకు, పిల్లలకు సూచనలు ఇస్తూ కృత్యాలు చేయించడం, ప్రతి పాఠానికి తప్పని సరిగా 'ఒక పాట' ను రూపొందించి పిల్లలచే సామూహికంగా పాడించడం జరిగింది.

IRI కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకొని ఉపాధ్యాయులు రేడియో కార్యక్రమాల ముందు, ప్రసార సమయంలో, ప్రసారం తరువాత చేయవలసిన కృత్యాలను పొందుపరిచి ప్రతి పాఠశాలకు అందించాలనే ఉద్దేశ్యంతో "ఉపాధ్యాయ కరదీపిక" ను తయారు చేయడం జరిగింది. కావున ఉపాధ్యాయ మిత్రులందరు ఈ కరదీపికను ఉపయోగించి రేడియో పాఠాలను పిల్లలకు వినిపించి, వారి సామర్థ్యాలను పెంపొందించే విధంగా తోడ్పడతారని ఆశిస్తూ......

......

( శ్రీమతి. వి. ఉషారాణి )
ఐ.ఏ.యస్
రాష్ట్ర ప్రాజెక్టు సంచాలకులు,
సర్వశిక్షా అభియాన్,ఆం.ప్ర.

# ఉపాధ్యాయ మార్గదర్శిని

| క్ర.సంఖ్య | కార్యక్రమం పేరు | తరగతి | సబ్జెక్టు |
|---|---|---|---|
| 1 | తొలకరి చిరుజల్లులు | 3 వ | తెలుగు |
| 2 | బాల భీముడు | 3 వ | తెలుగు |
| 3 | దారితప్పిన బాలు | 3 వ | తెలుగు |
| 4 | ఏమవుతుందో | 3 వ | తెలుగు |
| 5 | పారిపోయిన గిన్నెలు | 3 వ | తెలుగు |
| 6 | సహకారం | 3 వ | తెలుగు |
| 7 | మా ఆటలు | 3 వ | తెలుగు |
| 8 | మన పండుగలు | 3 వ | తెలుగు |
| 9 | పిల్లల మర్రి | 3 వ | తెలుగు |
| 10 | లడ్డూ బాధ | 3 వ | తెలుగు |
| 11 | గాలిపటం | 3 వ | తెలుగు |
| 12 | చెట్టుకోరిక | 3 వ | తెలుగు |
| 13 | ఆడుకుందాం | 3 వ | ప . వి |
| 14 | మనం ఏమేమి తింటాము | 3 వ | ప . వి |
| 15 | ఎవరేం పని చేస్తారు | 3 వ | ప . వి |
| 16 | ఆహారపు అలవాట్లు | 3 వ | ప . వి |
| 17 | కుటుంబం | 3 వ | ప .వి |
| 18 | మన చుట్టూ ఉన్న మొక్కలు | 3 వ | ప . వి |
| 19 | జంతువులు - వాటి నివాసాలు | 3 వ | ప . వి |
| 20 | మన గ్రామం | 3 వ | ప . వి |
| 21 | రకరకాల ఇళ్ళు | 3 వ | ప . వి |
| 22 | ఊరికి పోదాం | 3 వ | ప . వి |
| 23 | నీరు మన అవసరాలు | 3 వ | ప . వి |
| 24 | మూడంకెల సంఖ్యలను పోల్చుట | 3 వ | గణితం |
| 25 | తీసివేత | 3 వ | గణితం |
| 26 | కూడిక | 3 వ | గణితం |
| 27 | మూడంకెల సంఖ్యల పరిచయం స్థానవిలువలు | 3 వ | గణితం |
| 28 | భాగహారం | 3 వ | గణితం |
| 29 | ఆకారాలు - ఆకృతులు | 3 వ | గణితం |
| 30 | గుణకారం | 3 వ | గణితం |
| 31 | దత్తాంశ నిర్వహణ | 3 వ | గణితం |
| 32 | కొలతలు (పొడవు,బరువు, పరిమాణం) | 3 వ | గణితం |
| 33 | నిత్యజీవితంలో గణితం | 3 వ | గణితం |
| 34 | కాలం | 3 వ | గణితం |

## IRI పాఠాలు

ఉపాధ్యాయ మిత్రులారా!

ప్రాథమిక విద్యను గుణాత్మకంగా అందించడం మన ప్రధానలక్ష్యం ఈ దిశలో "విందాం-నేర్చుకుందాం"రేడియో పాఠాలు ప్రసారం చేస్తున్నాం. ఇందులో భాగంగా విద్యార్థులు విద్యా ప్రమాణాలను మరింత సమర్థవంతంగా సాధించడానికి IRI పాఠాలు ఉపయోపడతాయి.

IRI అంటే "ఇంటరాక్టివ్ రేడియో ఇన్స్ట్రక్షన్" అంటే రేడియోలో ఇచ్చిన సూచనల ఆధారంగా ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థులు కృత్యాలు నిర్వహించడం. ఆటలు ఆడటం, పాటలు పాడటం, సామర్థ్యాల ఆధారంగా కల్పించిన బోధానాభ్యసన ప్రక్రియలు, కృత్యాలలో చురుకుగా పాల్గొనాలి.

IRI రేడియో పాఠాలు ప్రపంచ దేశాల్లో 25 సంవత్సరాల క్రితమే ప్రసారంలో ఉన్నాయి. అనేక దేశాలు ఈ కార్యక్రమాన్ని వారి చిన్నారుల కోసం నిర్వహిస్తున్నాయి. వినడంతో పాటు సూచనల ఆధారంగా విద్యార్థులు కృత్యాలు చేయడం ఇందులో కీలకమైన అంశం.

పాఠ్యాంశాల సారాంశం సంభాషణ, నాటకీకరణ వంటి ప్రక్రియలతో కూడి ఉంటుంది. ప్రతి పాఠంలో ఒక 'ఆట' ఒక 'పాట' లేదా గేయం తప్పనిసరిగా ఉంటాయి.

ఈ IRI రేడియో పాఠాలు శాస్త్రీయోక్తంగా అవసరమైన మూల్యాంకన ప్రక్రియలతోప్రత్యేక శిక్షణ పొందిన అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు రూపొందించారు.

ఈ పాఠాలలో స్థిరంగా రేడియో (కేరక్టర్సు) పాత్రలు ఉండడం మరో విశేషం, రేడియో అక్కయ్య(గీతక్క), రాజు, లత అన్ని విషయాలలో (సబ్జెక్టులలో) ఉంటారు. విషయాల వారి తెలుగుకు "చిలుక" గణితానికి 'మామయ్య' పరిసరాల విజ్ఞానానికి 'తాతయ్య','రెక్కల గుర్రం' పాత్రలు విద్యార్థులతో పాటు పొల్గొంటాయి. ఆకర్షవంతమైన సంగీతం, పాఠాల రూపకల్పన జరిగింది.వీటిని సమర్థవంతంగా నిర్వహించడానికి తగిన సూచనలు ఈ కరదీపికలో పొందుపరచడం జరిగింది.

ఈ సూచనల ప్రకారం ఆశించిన విధంగా IRI పాఠాలు మీ విద్యార్థులకు వినిపించి వారు సబ్జెక్టుల వారీగా సామర్థ్యాలు సాధించడానికి మనవంతు కృషి చేద్దాం.

## IRI రేడియో పాఠాలు

### పాత్రలు - పరిచయం

| | |
|---|---|
| రేడియో అక్కయ్య : | ఈమె పేరు గీతక్క. ఈమె పాఠం ప్రారంభంలో పాఠ్యాంశ స్వభావాన్ని పరిచయం చేస్తుంది.<br>కృత్యాలు నిర్వహించడంలో, ఆటలు ఆడించడంలో పాటలు పాడించడంలో సహకరిస్తుంది. రాజు, లతలచే కొన్ని కృత్యాలకు జవాబులు చెప్పిస్తుంది. |
| రాజు, లత: | వీరు పాఠశాల వయసు పిల్లలు, వీరు చిలుక, తాతయ్య,రెక్కల గుర్రం, మామయ్య లతో సంభాషిస్తారు.అనుమానాలు నివృత్తిచేసుకుంటారు.అడిగిన ప్రశ్నలకు జవాబులు చెబుతారు. |
| చిలుక: | తెలుగు పాఠ్యాంశాల్లో రాజు,లతలు, "చిలుక" తో సంభాషిస్తారు. చిలుక అనేక విషయాలు చెప్తుంది. అనుమానాలు తీర్చుతుంది(ప్రత్యేక శబ్దంతో ఈ పాత్ర పరిచయమౌతుంది). పాఠాన్ని పిల్లలకు సంభాషణ రూపంలో బోధిస్తుంది. |
| మామయ్య : | "గణితం"లో ఈ పాత్ర ఉంటుంది. చిలుకలాగే గణిత పాఠ్యాంశాన్ని మామయ్య అనేకమైన ఉదాహరణలిస్తూ వివరిస్తాడు. రాజు,లతలతో మాట్లాడుతూ కృత్యాలు చేయిస్తాడు. |
| రెక్కల గుర్రం, తాతయ్య : | పరిసరాల విజ్ఞానంలో ప.వి-1 (సోషల్ స్టడీస్) కి రెక్కల గుర్రం,ప.వి -2 లో తాతయ్యపాత్రలు పరిచయమౌతాయి. రెక్కల గుర్రం పిల్లల్ని కూర్చోపెట్టుకొని కొన్ని ప్రదేశాలకు తీసుకువెళుతుంది."తాతయ్య" పిల్లల అనుమానాలు నివృత్తి చేస్తూ చక్కగా పాఠ్యాంశం వివరిస్తారు. రాజు,లతలు వీరితో సంభాషిస్తారు. |

# IRI పాఠాలు - ఉపాధ్యాయులకు సూచనలు

ప్రసార పూర్వ కృత్యాలు :

1. రేడియోను పనిచేసే స్థితిలో సిద్ధంగా ఉంచుకోవాలి.
2. ప్రసారానికి ముందు రోజు రాబోయే పాఠాన్ని చదవాలి.
3. రేడియో పాఠ్యాంశం వినడానికి విద్యార్థులను సంసిద్ధులను చేయాలి.
4. ముందుగా "గేయాన్ని" చార్టుపై రాసి పెట్టుకోవాలి.
5. కార్యక్రమ నిర్వహణకు అవసరమైన బోధనాభ్యసన సామగ్రిని సిద్ధంగా ఉంచుకోవాలి.
6. కార్యక్రమంలో నిర్వహించబోయే ఆటలు ఆడించే విధానాన్ని తెలుసుకొని ఉండాలి.
7. కృత్యాలు చేయడానికి వీలుగా తరగతి గదిని సిద్ధం చేసుకోవాలి.

ప్రసార సమయ కృత్యాలు:

1. రేడియో టీచర్ ఇచ్చే సూచనలను పాటిస్తూ, పిల్లలచే పాటింప జేయాలి.
2. కృత్యాల నిర్వహణ సమయంలో పిల్లలందరూ ఆసక్తిగా పాల్గొనేలా చూడాలి.
3. అవసరమైన చోట విద్యార్థులకు సహకరించాలి.
4. కృత్యాల నిర్వహణ సమయంలో 'సి'గ్రూపు పిల్లలను గుర్తించాలి.
5. అవసరమైన చోట బోధనాభ్యసన సామాగ్రిని ఉపయోగించాలి.

ప్రసారానంతరం కృత్యాలు:

1. ఇచ్చిన ఇంటి పనిని పిల్లలందరూ నోట్‌బుక్స్‌లో రాసుకునేలా చూడాలి
2. 'సి' గ్రూపు పిల్లలకు మరొకసారి విషయావగాహన కల్పించాలి.
3. మరుసటి రోజు పిల్లలు చేసుకొని వచ్చిన ఇంటిపని సరిదిద్దాలి, చేయని పిల్లలచే తప్పక చేయించాలి.
4. ప్రసారమైన పాఠ్యాంశంలోని ముఖ్యమైన విషయాలను పిల్లలచే డైరీలో రాయించాలి.
5. ప్రసారమైన పాఠ్యాంశానికి సంబంధించి పిల్లలచే గీయించిన బొమ్మలు గోడపత్రికలో ప్రదర్శించాలి.

గమనిక : పాటకు సంగీతం కూర్చడంలో సాహిత్యంలో అప్పుడప్పుడు చిన్న పాటి మార్పులు జరిగే అవకాశం ఉంది కాబట్టి రేడియోలో పాఠం విని సరిచేసుకోవాలి.

# INTERACTIVE RADIO INSTRUCTION – (IRI)

## ఉపాధ్యాయ మార్గదర్శిని

### 1. తొలకరి చిరుజల్లులు

| | |
|---|---|
| 1. విషయం: తెలుగు | 2. తరగతి: 3వ తరగతి |
| 3. పాఠం: తొలకరి చిరుజల్లులు | 4. సమయం: 30నిమిషాలు |

5. బోధనా లక్ష్యాలు :

- సంభాషణల ద్వారా పాఠ్యాంశాన్ని అవగాహన పరచడం
- గేయాన్ని రాగ యుక్తంగా పాడించడం, అభినయింప చేయడం.
- పిల్లల్లో దేశభక్తి స్ఫూర్తిని పెంపొందించడం
- విన్న, చదివిన అంశంపై ప్రశ్నలకు, సమాధానాలు చెప్పించడం
- పాఠ్యసారాంశాన్ని సొంత మాటల్లో చెప్పించడం, రాయించడం
- పిల్లలు రెండు, మూడు అక్షర పదాలు చెప్పగలుగుతారు, అచ్చులు, హల్లులను గుర్తించి, చెప్పగలుగుతారు.
- పాటద్వారా పాఠ్యసారాంశాన్ని అర్థంచేసుకొని, పాటను సొంతంగా పాడుతారు.

6. బోధనాభ్యసన సామగ్రి :

- పాఠ్య పుస్తకాలు
- తెల్లకాగితాలు,పెన్నులు, పెన్సిల్లు
- నోటు పుస్తకాలు
- 9 తెల్లకాగితపు చీటీలపై అంటే మొదటి 3 చీటీలపై 'రెండు అక్షర పదాలు' అని తరువాత 3 చీటీపై 'మూడు అక్షర పదాలు' తరువాత 3 చీటీలపై 'నాలుగు అక్షర పదాలు' అని రాయాలి. ఆటలో ఉపయోగించాలి.
- 10 కాగితపు చీటీలు తీసుకోవాలి మొదటి 5 చీటీలపై అచ్చు అక్షరాలు ఒక్కొక్క చీటిపై ఒక్కొక్క అక్షరం రాయాలి. మిగతా 5 చీటీలపై హల్లు అక్షరాలు ఒక్కొక్క చీటీపై ఒక్కొక్క హల్లు అక్షరం రాయాలి ఆటలో ఉపయోగించాలి.
- పాట రాసి ఉంచిన చార్టు.

ఆట : పరిగెడుదాం - పదాలు చెబుదాం

- రేడియో టీచర్ సూచనలు పాటిస్తూ, ఆటను ఆడించాలి
- పిల్లలను వృత్తాకారంగా నిల్చోమనాలి.
- రేడియో టీచర్ సూచనల ప్రకారం చేయాలి

ఉదా : మ్యూజిక్ వచ్చినపుడు -ముందుకు దూకండి అంటే ముందుకు దూకాలి వెనకకు దూకండి అంటే వెనకకు దూకాలి.

- మ్యూజిక్ వచ్చినంత సేపూ ఉన్న చోటే పరిగెత్తుతున్నట్లు నటించాలి.

- మ్యూజిక్ ఆగిపోగానే ఆపివేయాలి. టీచర్ చెప్పిన విద్యార్థి వృత్తంలో ఉన్న చీటి తీసి, అందులో అడిగిన విధంగా సమాధానం చెప్పాలి.
  ఉదా: 1. పదాలు చెప్పడం 2. అచ్చులను, హల్లులను గుర్తించడం

❖ కార్యక్రమంలో నిర్వహించబోయే కృత్యాల నిర్వాహణపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలి.

**Segment 4**

కృత్యం -1 : సంభాషణల అవగాహనపై - పరిశీలన

❖ రేడియో టీచర్ అడిగే ప్రశ్నలకు, తరగతిలోని విద్యార్థులతో సమాధానం చెప్పించాలి 'లత,' రాజు' లు చెప్పే సమాధానాలను వినేలా చూడాలి.

కృత్యం -2 : గేయ పంక్తులను చదవడం- ప్రశ్నలకు సమాధానాలు చెప్పడం.

❖ పాఠ్యపుస్తకంలో 2 వ పేజిలో గల గేయంలోని మొదటి మూడు భాగాలను పిల్లలందరూ చదివేలా చూడాలి.
❖ రేడియో టీచర్ అడిగే ప్రశ్నలకు విద్యార్థులతో సమాధానాలు చెప్పించాలి

కార్యక్రమంలో ప్రసారమయ్యే పాటను చార్టుపై స్పష్టంగా రాసి తరగతి గదిలో ప్రదర్శించాలి.

పాట

పల్లవి : కిలకిల మను పిల్లలం!
తొలకరి చిరుజల్లులం !
అల్లరితో ఎల్లరినీ
అలరించే పిల్లలం!

చరణం : తెలుగు తల్లి తోటలోని
వెలుగు లీను పువ్వులం
భారతి చిరు పెదవులపై
పరవశించు నవ్వులం //కిల కిల మను//

చరణం 2: భరతమాత హారంలో
మెరియుచున్న రవ్వలం
రత్నగర్భపదములపై
రవళించే మువ్వలం //కిల కిల మను//

చరణం 3: మంచితనం మనసులలో
పంచి పెట్టు గువ్వలం
భారతమ్మ బొమ్మరిండ్ల
పాలు పెరుగు బువ్వలం //కిల కిల మను//

## 2. బాల భీముడు

1. విషయం: తెలుగు
2. తరగతి: 3వ తరగతి
3. పాఠం: బాల భీముడు
4. సమయం: 30నిమిషాలు

5. బోధనా లక్ష్యాలు :

- సంభాషణల ద్వారా పాఠ్యాంశాన్ని అవగాహన పరచడం
- పిల్లలు బాల భీముని కథను సొంత మాటల్లో చెప్పగలగడం.
- కథను ధారాళంగా చదవగలగడం
- బాల భీముని గురించి సొంత మాటల్లో రాయగలగడం
- పిల్లల్లో ప్రశంశా సామర్థ్యాన్ని పెంపొందింప చేయడం
- పిల్లల్లో అభినందించే గుణాన్ని అలవర్చడం
- పిల్లల్లో ఊహాశక్తిని పెంపొందింప జేయడం
- పిల్లల్లో సేకరణ సామర్థ్యాలను పెంపొందింప జేయడం

6. బోధనాభ్యసన సామాగ్రి:

- పాఠ్యపుస్తకాలు
- పాఠ్యపుస్తకంలోని 13 వ పేజీలోని పదజాలం చిత్రాలు గీచిన చీటీలు
- 14 వ పేజీలోని భాషగురించి తెలుసుకుందాం శీర్షికలోని పదాలు రాయబడిన చీటీలు
- పొడవాటి తాడు
- కర్చీఫ్
- సుద్దముక్కలు

కార్యక్రమంలో నిర్వహించబోయే ఆటను ఆడించే విధానాన్ని తెలుసుకొని ఉండాలి
ఆట :

- తాడు లాగే ఆట ఆడటానికి పిల్లలందరినీ రెండు జట్లుగా విభజించాలి
- పిల్లల పుస్తకాలన్నీ తరగతి గదిలో ఒక ప్రక్కకు పెట్టించాలి.
- తరగతి గది మధ్యలో సుద్దముక్క సాయంతో ఒక పొడవాటి గీత గీయాలి.
- ఒక జట్టుకు 'ఎ' అని, రెండవ జట్టుకు 'బి' అని పేరు పెట్టారు.
- తరగతి గదిలో గీచిన గీతకు ఒకవైపున 'ఎ' జట్టు పిల్లలను గీతకు మరొకవైపున 'బి' జట్టు పిల్లలను నిలబెట్టాలి.
- ఒక పొడవాటి తాడును తీసుకొని దాని మధ్యలో 'కర్చీఫ్' ను ముడివేయాలి
- ఆ తాడును రెండు జట్లలోని పిల్లలను పట్టుకోమనాలి.
- తాడు మధ్య ముడివేసిన 'కర్చీఫ్' - క్రింద గీచిన గీతపై భాగాన ఉండేలాగా జాగ్రత్త వహించాలి.
- 5 చీటీలపై ఒక్కొక్క చీటీపై ఒక్కొక్క చిత్రం - పలక, గంప, వంకాయ,పాము, గద చిత్రాలను గీచి సిద్ధంగా ఉంచుకోవాలి
- ఆ చీటీలను చిన్న డబ్బాలో వేసి ఉంచుకోవాలి.

- రేడియో టీచర్  ఒకటి, రెండు, మూడు అవగానే ఎ,బి జట్లలోని పిల్లలు తాడును తమ వైపుకు లాగాలి.
- కర్చీఫ్ కట్టిన భాగం ఏ జట్టువైపుకు వస్తుందో ఆ జట్టువారు పోటీలో గెలిచినట్టుగా భావించాలి.
- గెలిచిన జట్టులోని వారు డబ్బాలోనుండి ఒక చీటీ తీయాలి.
- దానిలో ఉన్న బొమ్మ ఏదో బిగ్గరగా చెప్పాలి.
- ఓడిన జట్టువారు ఆ పదానికి వచనం మార్చి చెప్పాలి.
- పాఠ్యపుస్తకం 14 వ పేజీలోని VII లో (అ) అభ్యాసంలోని జంట పదాలను ఒక్కొక్క చీటీపై ఒక్కొక్క జంట పదాలను రాయాలి.

- ఆ చీటీలను  చిన్న డబ్బాలోవేసి టీచరు వద్ద ఉంచుకోవాలి
- ఓడిన జట్టు వారు డబ్బాలోని ఒక చీటీని తీసి, దానిపై రాసి ఉన్న పదాలను స్పష్టంగా చదవాలి.

కార్యక్రమంలో నిర్వహించబోయే కృత్యాల నిర్వాహణపై  అవగాహన కలిగి ఉండాలి

కృత్యాలు: (1)

- సంభాషణల ద్వారా విన్న పాఠ్యాంశంపై రేడియో టీచర్  అడిగిన ప్రశ్నలకు పిల్లలు సమాధానం చెప్పాలి.
- పిల్లలు తాము చెప్పిన సమాధానాలను రాజు,లత  చెప్పిన సమాధానాలతో సరిపోల్చుకోవాలి.

కృత్యాలు: (1)

- పాఠ్యపుస్తకం 10 వ పేజీలోని 3 వ పేరాను పిల్లలు అర్థం చేసుకుంటూ చదవాలి.
- ఆ పేరాకు సంబంధించి రేడియో టీచర్  అడిగే ప్రశ్నలకు తరగతిలోని పిల్లలచే సమాధానాలు చెప్పించాలి.

కార్యక్రమంలో ప్రసారమయ్యే పాటను చార్టుపై స్పష్టంగా రాసి తరగతి గదిలో ప్రదర్శించాలి.

పాట

పల్లవి :  బాల భీముడు - మన బాల భీముడు
చిన్ననాడె తన బలమును- చూపినాడు వీరుడు  //బాల//

చరణం 1: పాండవులలో  బలవంతుడు - కౌరవులకు భయంకరుడు
తల్లి ఒడినుండి జారినాడు - బండ పగల గొట్టినాడు  //బాల//

2. పండ్ల కోయవచ్చినట్టి - బాల భీముని
కోయకుండ అడ్డుకొనిరి -కౌరవేయులు
రోషంతో భీముడు -చెట్టు మొదలు నూపి
కౌరవులనందరిని -క్రిందికి పడదోసినాడు  //బాల//

3. విషాన్నమును తిన్నాడు -పాముల కాటుకు బ్రతికాడు
మంచికొరకై తన బలమును -ప్రయోగించె ధీరుడు //బాల//

## 3. దారి తప్పిన బాలు

అ. విషయం: తెలుగు　　　　　　　　　　ఆ. తరగతి: 3వ తరగతి

ఇ. పాఠం: దారి తప్పిన బాలు　　　　　　　ఈ. సమయం: 30నిమిషాలు

ఉ. బోధనా లక్ష్యాలు : విద్యార్థులు

- సంభాషణల ద్వారా పాఠ్యాంశాన్ని అవగాహన చేసుకుంటారు
- కథను స్వంత మాటల్లో చెప్పగలుగుతారు.
- కథను ధారాళంగా చదవ గలుగుతారు
- కథను స్వంత మాటల్లో రాయగలుగుతారు
- బాలు కథను పొడిగించి రాయగలుగుతారు
- ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలనే స్పృహను పొందుతారు.
- బాధల్లో ఉన్నవారి పట్ల సానుభూతిని వ్యక్తంచేసే గుణం అలవర్చుకుంటారు
- ఆట,పాటల ద్వారా శారీరక,మానసికోల్లాసాలను పొందుతారు.

ఊ. బోధనాభ్యసన సామాగ్రి:

1. పాఠ్యపుస్తకాలు
2. పిల్లల నోట్ బుక్స్
3. సుద్దముక్కలు
4. పాఠ్యపుస్తకంలోని 22 వ పేజీలోని (ఈ) శీర్షిక క్రింద ఉన్న వాక్యాలు రాసిన చీటీలు
5. 24 వ పేజీలోని భాష గురించి తెలుసుకుందాం శీర్షికలోని పదాలు రాసిన చీటీలు
6. చీటిలు వేయడానికి డబ్బా.

ఎ. కార్యక్రమంలో నిర్వహించబోయే ఆటను ఆడించే విధానాన్ని తెలుసుకొని ఉండాలి.

ఆట:

- తరగతి గది మధ్యలో సుద్దముక్క సాయంతో పెద్ద వృత్తం గీయాలి
- ఆ వృత్తంపై ఏదో ఒకచోట అడ్డంగా ఒక గీత గీయాలి
- వ్యతిరేక వాక్యాలు చెప్పించడం కోసం 22 వ పేజీలో ఉన్న వాక్యాలు చీటీలపై రాసి ఉంచుకోవాలి.
- ఆ చీటీలను ఒక డబ్బాలో వేసి టీచర్ దగ్గర ఉంచుకోవాలి
- పిల్లలందరూ వృత్తం చుట్టూ నిలబడాలి.
- రేడియోలో 'మ్యూజిక్' అని **Radio Teacher** చెప్పగానే మ్యూజిక్ - వినిపిస్తుంది
- మ్యూజిక్ - ఆగిపోగానే పిల్లలు వృత్తం చుట్టూ తిరగడం ఆపేయాలి
- వృత్తంపై గీచిన అడ్డగీతకు దగ్గరలో ఉన్న విద్యార్థి డబ్బాలో నుండి ఒక చీటీ తీయాలి.
- ఆ చీటీలోని వాక్యం చదివి, ఆ వాక్యానికి వ్యతిరేక వాక్యం చెప్పాలి.
- పాఠ్య పుస్తకంలోని 24 వ పేజీలోని భాషను గురించి తెలుసుకుందాం అనే శీర్షికలోని జంట పదాలను చీటీలపై రాసి ఉంచుకోవాలి.

- వాటిని ఒక డబ్బాలో వేసి టీచర్ దగ్గర ఉంచుకోవాలి.
- మ్యూజిక్  మొదలవగానే పిల్లలందరూ వృత్తం చుట్టూ తిరగాలి.
- వృత్తంపై ఉన్న అడ్డు గీతకు దగ్గరగా ఉన్న విద్యార్థి ఉబ్బాలోనుండి ఒక చీటీ తీయాలి.
- ఆ చీటీలో ఉన్న హ్రస్వాక్షరాలు మరియు దీర్ఘాక్షరాలను స్పష్టంగా చదవాలి

ఏ. కార్యక్రమంలో నిర్వహించబోయే కృత్యాల నిర్వహణపై అవగాహన కలిగి ఉండాలి

కృత్యం -1

- విన్న పాఠ్యాంశంపై రేడియో టీచర్ అడిగే ప్రశ్నలకు పిల్లలచే సమాధానాలు చెప్పించాలి.
- పిల్లలు తాము చెప్పిన సమాధానాలను రాజు,లత చెప్పిన సమాధానాలతో సరిపోల్చుకోవాలి.

కృత్యం -2

- పాఠ్య పుస్తకంలోని 18 వ పేజీ తెరవాలి.
- దానిలో మొదటి పేరాను అర్థం చేసుకుంటూ చదవాలి.
- పిల్లలు చదివిన పేరా లోని అంశాలపై రేడియో టీచర్  అడిగే ప్రశ్నలకు పిల్లలు సమాధానాలు చెప్పాలి.
- పిల్లలు తాము చెప్పిన సమాధానాలను రాజు,లత చెప్పిన సమాధానాలతో సరిపోల్చుకోవాలి.

ఐ. కార్యక్రమంలో ప్రసారమయ్యే పాటను చార్టుపై స్పష్టంగా రాసి తరగతి గదిలో ప్రదర్శించాలి.

పాట

పల్లవి : అదిగదిగో ఎలుగు పిల్ల - దాని పేరు బాలు
ఆటలాడ వెళ్ళింది  - అల్లదిగో చూడు   //అదిగదిగో//

చరణం 1 : దాగుడు మూతలాడుతూ - దారి మరిచి పోయింది
స్నేహితులను వెదుకుతూ - రోడ్డుపైకి వచ్చింది
రోడ్డుపైన ఆగి ఉన్న - బస్సులోకి చేరింది
లోపలున్న జనులను -ఎంతో భయ పెట్టింది   //అదిగదిగో//

చరణం 2 : బస్సుకింద దూరింది- పొగవాసన చూసింది
వేడికది ఉండలేక - బస్సులోకి ఎక్కింది
సీటుపైన కూర్చుంది - చక్రమును తిప్పింది
అలసిపోయి ఉన్నతాను - అచటె నిద్రపోయింది

# 4. ఏమవుతుందో

1. విషయం: తెలుగు　　2. తరగతి: 3వ తరగతి
3. పాఠం: ఏమవుతుందో　　4. సమయం: 30నిమిషాలు

5. బోధనా లక్ష్యాలు :

విద్యార్థులు :

- సంభాషణలు ద్వారా గేయాన్ని అవగాహన పరచడం
- గేయ సారాంశాన్ని సొంతమాటల్లో చెప్పడం, రాయడం
- విన్న, చదివిన వాటిపై అడిగిన ప్రశ్నలకు, సమాధానాలు చెప్పించడం.
- ప్రకృతి ధర్మాలను తెలుసు కుంటారు. అవి లేకపోతే ఏమవుతుందో తెలుసుకొని, వాటి విలువను గుర్తించ గల్గుతారు.
- ఆధారాలతో పదాలను,వాక్యాలను చెప్పగలుగుతారు.
- ద్విత్వాక్షరంతో పదాలను చెప్పగలుగుతారు.
- సూచించిన చిత్రాలను గీయగలుగుతారు, రంగులువేసి, వాటిగురించి రాయ గలుగుతారు
- పాట ద్వారా పాఠ్య సారాంశాన్ని పూర్తిగా అవగాహన పొంది, పాటను సొంతంగా పాడగలుగుతారు.

6. బోధనాభ్యసన సామాగ్రి :

- పాఠ్య పుస్తకం
- నోటు పుస్తకాలు,పెన్నులు, పెన్సిల్లు
- తెల్లకాగితాలు, సుద్దముక్క, నల్లబల్ల
- పాట రాసిన చార్టు

ఆట : 'చెప్పినట్లు చేయండి - పదాలు చెప్పండి'

- రేడియో టీచర్ చెప్పిన సూచనలు ఆధారంగా ఆటను ఆడించాలి
- పిల్లలందరిని దూర దూరంగా నిల్చో పెట్టాలి
- పిల్లలు రేడియో టీచర్ సూచనలు విని, **Music** - వచ్చినప్పుడు నటించాలి (సృజనాత్మకత)
- రేడియో టీచర్ ఇచ్చే ఆధారాలతో - సమాధానాలు చెప్పాలి.
  ఉదా. 1.ఉదయించకుంటే ఈ పదం దేనికి సంబంధించినది ?
  　　జ. సూర్యుడు

ఈ కార్యక్రమంలో నిర్వహించపోయే కృత్యాల నిర్వహణపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలి.

**Segment 4**

కృత్యం -1 : సంభాషణల అవగాహనపై - పరిశీలన

❖ రేడియో టీచర్ అడిగే ప్రశ్నలకు, పిల్లలతో సమాధానం చెప్పించాలి 'లత,'రాజు' లు చెప్పే సమాధానాలను వినేలా చూడాలి.

కృత్యం -2 : గేయ భాగాలను చదవడం- ప్రశ్నలకు సమాధానాలు చెప్పడం.

- పాఠ్యపుస్తకంలో 26 వ పేజిలో గల గేయంలోని మొదటి రెండు భాగాలను చదివించాలి.
- రేడియో టీచర్ అడిగే ప్రశ్నలకు సమాధానాలను - విద్యార్థులతో చెప్పించాలి

కార్యక్రమంలో ప్రసారమయ్యే పాటను చార్టుపై స్పష్టంగా రాసి తరగతి గదిలో ప్రదర్శించాలి.

పాట

పల్లవి : బాలల్లారా వినరండి
ఏమవుతుందో చెప్పండి. //2//

చరణం : సూర్యుడు ఉదయించకుండా
వెలుగు,వేడి ఇవ్వకుంటే
చినుకు నేల రాలకుండా
మబ్బులోనే దాగి ఉంటే
ఏమవుతుందో చెప్పండి //2//

చరణం :2: విత్తులు మొలకెత్తకుండా
భూమిలోనే దాగి ఉంటే
పంటలేవి పండకుండ
పుడమి తల్లి అడ్డుకుంటే
ఏమవుతుందో చెప్పండి //2//

చరణం :3: నీరు మనకు అందకుండా
నదులే ప్రవహించకుంటే
ఇరుగు పొరుగు లేకుండా
తోడు ఎవరు లేకుంటే
ఏమవుతుందో చెప్పండి //2//

# 5.పారిపోయిన గిన్నెలు

1. విషయం: తెలుగు
2. తరగతి: 3వ తరగతి
3. పాఠం: పారిపోయిన గిన్నెలు
4. సమయం: 30నిమిషాలు

5. బోధనా లక్ష్యాలు :

విద్యార్థులు :

- సంభాషణలు ద్వారా గేయాన్ని అవగాహన పరచడం
- హాస్య కథలపై అవగాహన పొందుతారు, అలాంటి కథలను సేకరించగలరు
- పాఠ్యంశ సారాంశాన్ని అర్థం చేసుకొని, సొంతమాటల్లఓ చెప్పగలుగుతారు
- గేయ సారాంశాన్ని సొంతమాటల్లో చెప్పడం, రాయడం
- విన్న, చదివిన వాటిపై అడిగిన ప్రశ్నలకు, సమాధానాలు చెప్పగలుగుతారు
- సూచించిన పదాలు చెప్పగలుగుతారు ఉదాహరణాలు ఇవ్వగలుగుతారు
- చదివిన అంశాలకి సంభాషణలు రాయగలుగుతారు
- పాట ద్వారా పాఠ్య సారాంశాన్ని అవగాహన చేసుకొని, పాటను సొంతంగా పాడగలుగుతారు.

6. బోధనాభ్యసన సామాగ్రి :

- పాఠ్య పుస్తకం
- నోటు పుస్తకాలు,పెన్నులు, పెన్సిల్లు
- తెల్లకాగితాలు
- ఆరు చీటీలు తీసుకోవాలి 1,2 చీటీలపై సరళాక్షర పదాలని, చీటీలపై ద్విత్వాక్షర పదాలని 5,6 చీటీలపైన సంయుక్తాక్షర పదాలని రాయాలి.
- ఆరు చీటీలు తీసుకోవాలి ఒక్కొక్క చీటీపై ఒక్కొక్క పదాన్ని రాయాలి
  1. వ్యాపారం 2.దురాశ 3. నీతి 4. మోసం 5 గడప 6. తడక
- పాట రాసిన చార్టు

ఆట : పరిగెడుతాం - పదాలు చెబుదాం

- రేడియో టీచర్ చెప్పిన సూచనలు పాటిస్తూ ఆటను ఆడించాలి
- పిల్లలను వృత్తాకారంగా నిల్చోపెట్టాలి
- మ్యూజిక్ రాగానే రేడియో టీచర్ చెప్పిన విధంగా పిల్లలతో చేయించాలి
- ఆటలో చీటీ తీయించి పదాలు చెప్పించాలి

కృత్యం 1 : ఇందులో సరళ, ద్విత్వ, సంయుక్త పదాలు చెప్పించాలి

కృత్యం 2 : ఇందులో అంత్యాక్షరి పదాలు చెప్పించాలి

ఈ కార్యక్రమంలో  ప్రసారమయ్యే/నిర్వహించే కృత్యాల పట్ల స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలి.

**Segment 4**

కృత్యం -1 :

- ❖ రేడియో టీచర్ అడిగే ప్రశ్నలకు, విద్యార్థులతో సమాధానం చెప్పించాలి 'లత,'రాజు' లు చెప్పే సమాధానాలను పిల్లలు వినేలా చూడాలి.

కృత్యం -2 : గేయ భాగాలను చదవడం- ప్రశ్నలకు సమాధానాలు చెప్పడం.

- ❖ పాఠ్యపుస్తకంలో 34 వ పేజిలో గల రెండవ పేరాను పిల్లలందరూ చదివేలా చూడాలి ప్రశ్నలకు సమాధానాలను - విద్యార్థులతో చెప్పించాలి.

కార్యక్రమంలో ప్రసారమయ్యే పాటను చార్టుపై స్పష్టంగా రాసి తరగతి గదిలో ప్రదర్శించాలి.

పాట

పల్లవి : బాలల్లారా ! విన్నారా ! పారిపోయిన గిన్నెల కథను
బాలల్లారా ! విన్నారా ! ఆశబోతు వరహాలయ్య కథను

చరణం :1 వరహాలయ్య అద్దెగిన్నెలను
రామకృష్ణనకు ఇచ్చాడు
గిన్నెకు గిన్నె పుట్టిందంటూ
రామకృష్ణుడు తిరిగివచ్చాడు //పల్లవి//

చరణం :2 రెండోసారి గిన్నెలకోసం
రామకృష్ణుడే వచ్చాడు
గిన్నెకు గిన్నె వస్తుందనుకొని
వరహాలయ్య ఇచ్చాడు //పల్లవి//

చరణం:3 ఇచ్చిన గిన్నెలు ఇవ్వకపోగా
పారిపోయెనని కృష్ణుడు చెప్పగ
రాయల వద్ద తగువు పెట్టగా
నిజమేనంటూ రాజన్నాడు //పల్లవి//

చరణం:4: నిజం తెలుసుకొని వరహాలయ్య
రాయల తీర్పుకు తలదించాడు
రామకృష్ణుడు బుద్ధి చెప్పెనని
నీతిగ బ్రతుకుట నేర్చాడు

## 6. సహకారం

అ. విషయం: తెలుగు ఆ.తరగతి: 3వ తరగతి

ఇ పాఠం: సహకారం ఈ.సమయం: 30నిమిషాలు

ఉ. బోధనా లక్ష్యాలు :

విద్యార్థులు :

- సంభాషణలు ద్వారా గేయాన్ని అవగాహన పరచడం
- గేయ కథను సొంత మాటల్లో చెప్పించుట
- పిల్లలు కథను స్వంత మాటల్లో రాయగలగడం
- పిల్లల్లో దయాగుణం పెంపొందింప జేయుట
- పిల్లల్లో అభినందన విలువలు పెంపొందింప జేయుట
- పిల్లలకు సహకారభావం అలవాటు చేయుట
- ఏకవచన,బహువచన రూపాలు,సొంత వాక్యప్రయోగాల ద్వారా పదజాలాభివృద్ధికి కృషి చేయటం.
- పిల్లల్లో కళాకౌశలాన్ని పెంపొందింపజేయటం
- పిల్లల్లో సృజనాత్మకతను వెలికితీయుట
- ఆట,పాటల ద్వారా శారీరక మానసికోల్లాసాలను కలిగించుట

6. బోధనాభ్యసన సామాగ్రి :

- పాఠ్య పుస్తకం
- పిల్లల నోటు పుస్తకాలు
- సుద్దముక్కలు

కార్యక్రమంలో నిర్వహించబోయే ఆటను ఆడించే విధానాన్ని గూర్చి తెలుసుకొని ఉండాలి

ఆట:

- పిల్లల పుస్తకాల బ్యాగులన్నీ గదిలో ఒక ప్రక్కకు పెట్టించాలి
- గది మధ్యలో సుద్ద ముక్కతో ఒక పెద్ద వృత్తం గీయాలి
- పిల్లలందరూ వృత్తంపై నిలబడాలి
- రేడియో టీచర్ స్టాప్ అని చెప్పి మ్యూజిక్ ఆపివేయగానే ఇద్దరిద్దరు పిల్లలు జతలు,జతలుగా వృత్తంలోకి వెళ్ళాలి
- పిల్లలు జతలు,జతలుగా వృత్తంలోకి వెళ్ళినతరువాత రేడియో టీచర్ చెప్పిన పదానికి ఒక విద్యార్థిచే వచనం చెప్పించాలి
- పాఠ్యపుస్తకంలోని 55 వ పేజీలోని పదజాలం శీర్షికలో 'అ' విభాగంలోని జంట పదాలను అలాగే నల్లబల్లపై రాయాలి.

- పిల్లలు జతలు జతలుగా ఏర్పడిన తరువాత రేడియో టీచర్ సూచనలకు అనుగుణంగా ఒక్కొక్క విద్యార్థిగా ఒక జత పదాలు చెప్పించాలి.
- ఆ విద్యార్థి చేత ఆ పదాలతో సొంతంగా ఒక వాక్యం చెప్పించాలి
- ఉదా: కుందేలు కాలినొప్పితో లబలబ మొత్తుకుంది.

ఈ కార్యక్రమంలో ప్రసారమయ్యే/నిర్వహించే కృత్యాల పట్ల స్పష్టమైన అవగాహ కలిగి ఉండాలి.

కృత్యం -1 :

- ❖ సంభాషణల ద్వారా విన్న పాఠ్యాంశంపై రేడియో టీచర్ అడిగే ప్రశ్నలకు, విద్యార్థులతో సమాధానం చెప్పించాలి
- ❖ పిల్లలు తాము చెప్పిన సమాధానాలను 'లత,'రాజు' లు చెప్పే సమాధానాలతో సరిపోల్చుకోవాలి.

కృత్యం -2 :

- ❖ పాఠ్యపుస్తకంలో 52 వ పేజిలో గల మొదటి మూడు చరణాలు పిల్లలు అర్థంచేసుకుంటూ చదవాలి.
- ❖ చదివిన చరణాలలో రేడియో టీచర్ సూచనలకు అనుగుణంగా మూడు అక్షరాల పదాలు,నాలుగు అక్షరాల పదాలు, ప్రాస పదాలు గుర్తించి పిల్లలచే చెప్పించాలి.
- ❖ లబలబ మని మొత్తుకుంది ఇలాంటి వాక్యాలు పిల్లలచే చెప్పించాలి.

కార్యక్రమంలో ప్రసారమయ్యే పాటను చార్టుపై స్పష్టంగా రాసి తరగతి గదిలో ప్రదర్శించాలి.

పాట

పల్లవి: చక్కనైన కుందేలు -చకచకమని గంతులేసె
పట్టుతప్పి పడిపోయె -కాలేమొ విరిగిపోయె //చక్కనైన//

చరణం : బాధనేమొ తాళలేక —-బావురుమని ఏడ్చింది
కదలలేక మెదలలేక - కూలబడి పోయింది
చూచినట్టి పిచ్చుకమ్మ- అందరికి చెప్పింది
ఎద్దన్న డాక్టరొచ్చి-పసరుమందువేసింది //చక్కనైన//

చరణం.2: సాటి జీవులన్నివచ్చి-పలుకరించి వెళ్ళాయి
స్నేహితులు చెంతవారి -సేవలెన్నొ చేశాయి
కాలమేమొ గడిచింది -కుందేలు కోలుకుంది
నేస్తములకందరికి-కృతజ్ఞతలు చెప్పింది //చక్కనైన//

## 7.మా ఆటలు

అ. విషయం: తెలుగు | ఆ. తరగతి: 3వ తరగతి

ఇ. పాఠం: మా ఆటలు | ఈ. సమయం: 30నిమిషాలు

ఉ. బోధనా లక్ష్యాలు :

విద్యార్థులు :

- సంభాషణలు ద్వారా పాఠ్యాంశాన్ని అవగాహన పరచడం
- వివిధ ఆటలను పిల్లలకు పరిచయం చేయడం
- గేయాన్ని రాగయుక్తంగా పాడించడం
- ఇష్టమైన ఆటగురించి చెప్పించడం, రాయించడం
- గేయాన్ని చదివించి ప్రశ్నలకు సమాధానాలు చెప్పించడం
- విన్న అంశంపై ప్రశ్నలకు సమాధానాలు చెప్పించడం
- ఇచ్చిన పదాలను స్వంత వాక్యాలలో ఉపయోగించడం
- సూచించిన పేరాలోని నామవాచక పదాలను గుర్తింపజేయడం
- కాగితాలతో బొమ్మలు తయారు చేయించడం

ఊ. బోధనాభ్యసన సామాగ్రి :

- పాఠ్య పుస్తకం
- పిల్లల నోటు పుస్తకాలు
- పదాలు రాసిన చీటీలు
- సూచించిన వాక్యాల చార్టు

ఎ. కార్యక్రమంలో నిర్వహించబోయే ఆటను ఆడించే విధానాన్ని తెలుసుకొని ఉండాలి

ఆట

- పాఠ్యపుస్తకం 76 వ పేజీలో (ఆ)కృత్యంలోని 1.తెచ్చేస్తాం 2.వచ్చేస్తాం 3.చదివేస్తాం 4. పాడేస్తాం 5. లేచేస్తాం అనే పదాలను ఒక్కొక్క చీటీపై ఒక్కొక్క పదం రాసి మడతపెట్టి ఉంచుకోవాలి
- పిల్లల పుస్తకాల సంచులన్నీ తరగతి గదిలో ఒక ప్రక్కన పెట్టించాలి
- పిల్లలను వృత్తాకారంగా నిల్చోపెట్టాలి
- రేడియో టీచర్ స్టార్ట్ మ్యూజిక్ అనగానే మ్యూజిక్ మొదలవుతుంది

- మ్యూజిక్ వచ్చినంతసేపు పిల్లలు వలయాకారంలో తిరుగుతూ ఉండాలి
- రేడియో టీచర్ స్టాప్ మ్యూజిక్ అనగానే మ్యూజిక్ ఆగిపోతుంది
- మ్యూజిక్ ఆగిపోగానే పిల్లలు తిరగడం ఆపాలి.
- ఈ స్థితిలో ఒక విద్యార్థిచే ఒక చీటీ తీయించాలి
- ఆ విద్యార్థిచేత ఆ చీటీలో ఉన్న పదాన్ని ఉపయోగించి ఒక అర్థవంతమైన వాక్యం చెప్పించాలి
- మ్యూజిక్ మొదలు కాగానే తిరిగి అదే విధానాన్ని పాటించాలి

కృత్యం : 2

- 74 వ పేజీలో (ఆ) కృత్యం లో ఉన్న 1. కత్తి పడవలు విహరిస్తాం 2. వాగులు వంకలు చేసేస్తాం 3. వేలిముద్రలతో చేసేస్తాం 4. మట్టితో బొమ్మలు చిత్రాలు అనే వాక్యాలను నల్లబల్లపై రాయాలి.
- రేడియో టీచర్ సూచనలకు అనుగుణంగా ఒక్కొక్క విద్యార్థిచే ఒక్కొక్క వాక్యాన్ని సరిచేస చెప్పమనాలి.

ఏ. ఈ కార్యక్రమంలో నిర్వహించే కృత్యాల పట్ల స్పష్టమైన అవగాహ కలిగి ఉండాలి.

**Segment 4**

కృత్యం -1 :

- ❖ రేడియో టీచర్ అడిగే ప్రశ్నలకు, విద్యార్థులతో సమాధానం చెప్పించాలి
- ❖ పిల్లలు తాము చెప్పిన సమాధానాలను 'లత,'రాజు' లు చెప్పే సమాధానాలతో సరిపోల్చుకోనేలా చూడాలి.

కృత్యం -2 :

- ❖ పిల్లలందరూ పాఠ్యపుస్తకం 72 వ పేజీలోని'చెట్లు చేమలు ఎక్కేస్తాం' అనే గేయ భాగాన్ని చదవాలి.
- ❖ రేడియో టీచర్ అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పించాలి
- ❖ బొంగరాలు భలే తిప్పేస్తాం అనే గేయ భాగాన్ని చదివించాలి
- ❖ పై గేయ భాగంలో ఒత్తు పదాలతో కూడిన ఆటలపేర్లు చెప్పించాలి
- ❖ పై రెండుగేయ భాగాలలో పరికరాలు లేదా వస్తువులు ఉపయోగించకుండా ఆడే ఆటల పేర్లు చెప్పించాలి
- ❖ దాగుడు మూతలు అనే పదంలోని అక్షరాలను ఉపయోగించి మూడు పదాలు చెప్పించాలి

ఐ . కార్యక్రమంలో ప్రసారమయ్యే పాటను చార్టుపై స్పష్టంగా రాసి తరగతి గదిలో ప్రదర్శించాలి.

పాట

పల్లవి : ఆటలు ఆటలు ఆటలూ

ఆనందానికి బాటలు

ఆటలు ఆటలు ఆటలు

ఆరోగ్యానికి కోటలు

పిల్లలకిష్టం ఆటలూ

మా పిల్లలకిష్టం ఆటలూ // ఆటలు//

చరణం 1: తొక్కుడు బిళ్ళా దిగుడు పుల్లలూ

తొందరగా ఆడేస్తామండి

గుజ్జన గూళ్ళూ వామన గుంటలు

కూర్చొని ఆడేస్తామండి

చరణం 2: కప్పగంతులు కళ్ళకు గంతలు

కలిసే ఆడేస్తామండి

కోతి కొమ్మచ్చి చిర్రగోనెలు

గొప్పగ ఆడేస్తామండి

చరణం 3 : ఒప్పులకుప్ప దాగుడు మూతలు

ఒప్పుగ ఆడేస్తా మండి

బంతీ బ్యాటు పట్టి ఊపుతూ

భలేగ ఆడేస్తామండీ

# 8.మన పండుగలు

1. విషయం: తెలుగు　　　　　　　　　　2.తరగతి: 3వ తరగతి

3 పాఠం: మన పండుగలు　　　　　　　　4. సమయం: 30నిమిషాలు

---

5. బోధనా లక్ష్యాలు :

విద్యార్థులు :

- సంభాషణలు ద్వారా పాఠ్యాంశాన్ని అవగాహన పరచడం
- పిల్లలకు మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన కల్పించడం
- ఇతరుల పండుగలను గౌరవించే సాంప్రదాయాన్ని పిల్లల్లో పెంపొందించడం
- విన్న, చదివిన అంశంపై అడిగే ప్రశ్నలకు సమాధానాలు చెప్పించడం
- పాఠ్యసారాంశాన్ని సొంతమాటల్లో చెప్పగలుగుతారు, రాయగలుగుతారు
- సూచించిన పండుగ గురించి మాట్లాడించడం, రాయించడం
- పదాలు ఆధారంగా పదాలు చెప్పించడం, వాక్యాలు చెప్పించడం
- పాట ద్వారా పాఠ్య సారాంశాన్ని పూర్తిగా అవగాహన పొంది, పాటను సొంతంగా పాడగలుగుతారు.

6. బోధనాభ్యసన సామాగ్రి :

- తెలుగు పాఠ్యపుస్తకం
- పిల్లల నోటు పుస్తకాలు, పెన్ను,పెన్సిల్
- తెల్లకాగితాలు
- ఆరు కాగితపు చీటీలు తీసుకోవాలి, ఒక్కొక్క చీటీపై కింద సూచించిన పండుగల పేర్లు రాయాలి.
  (అ) సంక్రాంతి (ఆ) ఉగాది (ఇ) రంజాన్ (ఈ) క్రిస్మస్ (ఉ)మొహరం (ఊ) దీపావళి
- పాటను రాసి ఉంచిన చార్టు

కార్యక్రమంలో నిర్వహించబోయే ఆటను ఆడించే విధానాన్ని గూర్చి తెలుసుకొని ఉండాలి

ఆట: "పరిగెడుదాం పండుగల పేర్లు చెబుదాం"

- రేడియో టీచర్ సూచనలు ఆధారంగా ఆటను ఆడించాలి
- పిల్లలను వృత్తాకారంగా నిల్చోపెట్టాలి
- మ్యూజిక్ వచ్చేంతవరకు పిల్లలను వృత్తం చుట్టూ తిరగమనాలి,మ్యూజిక్ ఆగిపోగానే

  పిల్లలతో చీటీ తీయించి 'పండుగ'గురించి మాట్లాడించాలి
- వాక్యాలలో దాగిఉన్న పదాలను గుర్తింప చేయాలి

ఈ కార్యక్రమంలో ప్రసారమయ్యే/నిర్వహించే కృత్యాల పట్ల స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలి.

**Segment 4**

కృత్యం -1 :

- రేడియో టీచర్అడిగే ప్రశ్నలకు,పిల్లలతో సమాధానం చెప్పించాలి. 'లత,'రాజు' లు చెప్పే సమాధానాలతో వినేలా చూడాలి.

కృత్యం -2 : పేరాను చదివించడం -ప్రశ్నలకు సమాధానాలు చెప్పించడం

- పాఠ్యపుస్తకంలో 65 వ పేజిలో గల సంభాషణలలో టీచర్గారి రెండవ సంభాషణను చదివించాలి.(ఇంకొక్క కథేమిటంటే- అక్కడ నుంచి అమావాస్య వరకు).
- రేడియో టీచర్ అడిగే ప్రశ్నలకు -సమాధానాలు చెప్పించాలి

కార్యక్రమంలో ప్రసారమయ్యే పాటను చార్టుపై స్పష్టంగా రాసి తరగతి గదిలో ప్రదర్శించాలి.

పాట

పల్లవి : పండుగలండీ పండుగలు - సరదా సరదా పండుగలు
విశాల భారతదేశంలోన - విశేషమైన పండుగలు

చరణం 1 : ముస్లిం సోదరులందరు కూడి - ముందుగ 'దర్గా' చూసేరు
ఊరు వాడా కలిసొచ్చి - 'ఉర్సు' పండుగ చేసేరు
క్రైస్తవులంతా కలిసేరు -తమిళినాడుకు వచ్చేరు
వేడుకోలుగా వారంతా- వేలంగి వేడుక చేసేరు //పల్లవి//

చరణం 2: ఆంధ్రా,బెంగాల్ ప్రజలు -దసరా పండుగ చేస్తారు
బొమ్మల కొలువు పెడుతారు. దుర్గా పూజలు చేస్తారు
తెలంగాణ ముంగిలిలో -గౌరి పూజలు చేస్తారు
మహిళలు చేరి పూలను పేర్చి - బతుకమ్మ పూజలు చేస్తారు //పల్లవి//

## 9.పిల్లల మర్రి

1. విషయం ః తెలుగు 2. తరగతిః 3

3. పాఠం పేరుః పిల్లల మర్రి 4.నిర్వహణసమయం ః 30నిమిషాలు

*5. బోధనా లక్ష్యాలుః* విద్యార్థులు :

- సంభాషణల ద్వారా పాఠ్యాంశాన్ని అవగాహన పరచడం.
- పాఠ్యాంశాన్ని స్వంత మాటల్లో చెప్పించడం
- పాఠ్యాంశాన్ని స్వంత మాటల్లో రాయించండి
- భాషారూపాలపై అవగాహన కలిగించడం
- పదజాలాన్ని అభివృద్ధి పరచడం
- ప్రశంసా గుణాన్ని అలవర్చడం
- ఆట ఆడించడం ద్వారా శారీరకోల్లాసం పెంపొందింపజేయడం
- పాట పాడించడం ద్వారా మానసికోల్లాసం కల్పించడం

*6. బోధనా సామగ్రి*

1. పాఠ్య పుస్తకం 2. పిల్లల నోట్‌బుక్స్ 3. సుద్ద ముక్కలు 4. పాట రాయబడిన చార్టు

*ఆటః-*

- పిల్లల పుస్తకాలన్నీ తరగతిగదిలో ఒక ప్రక్కన పెట్టించాలి.
- గది మధ్యలో సుద్దముక్క సాయంతో 'చెరువు' ఆకారంలో ఒక పెద్ద వృత్తం గీయాలి
- పిల్లలందరినీ ఆ వృత్తంపై నిలబెట్టాలి
- పిల్లలందరూ ఇప్పుడు చెరువుగట్టుపై నిలుచున్నారన్నమాట
- రేడియో టీచర్ 'నీటిలోకి' అనగానే పిల్లలందరూ ముందుకు దూకాలి. అంటే వృత్తం లోపలికి దూకాలి.
- 'గట్టుపైకి' అన్నప్పుడు వృత్తం మీదకు దూకాలి. అంటే వెనుకకు దూకాలన్నమాట.
- చెప్పినట్టు చెయ్యలేని వారు 'ఔట్' అయినట్టన్నమాట. వారు రేడియో టీచర్ అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పాలి.

ఈ కార్యక్రమంలో నిర్వహించబోయే కృత్యాల నిర్వహణపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలి.

*కృత్యం-1*

- పాఠ్యాంశంపై రేడియో టీచర్ అడిగే ప్రశ్నలకు ఒక్కొక్క విద్యార్థిచే సమాధానం చెప్పించాలి.
- పిల్లలు చెప్పిన సమాధానాలు రాజు, లతల సమాధానాలతో సరిచూసుకోవాలి.

*కృత్యం-2*

- పాఠ్యపుస్తకంలోని 100వ పేజీలోని 3వ పేరాను చదివించాలి.
- ఆ పేరాకు సంబంధించిన రేడియో టీచర్ అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పించాలి.

*కృత్యం-3*

- ఆటలో 'ఔట్' అయిన వారు రేడియో టీచర్ చెప్పిన పదానికి స్వంత వాక్యం చెప్పాలి.
- స్వంత వాక్యం చెప్పవలసిన పదాలు - ప్రయత్నం, పలుకరించు, కబుర్లు, ఆశ్చర్యంగా, సరదా

*కృత్యం-4*

- పాఠ్య పుస్తకంలో 105 వ పేజీలోని (ఆ) అభ్యాసాన్ని టీచర్ నల్లబల్లపై రాయాలి.

    1. జ్యోతి పాట ...........
    2. హరీశ్ ఆటలు ...........
    3. అమ్మ బజారుకు ..............
    4. తాత కథలు ...........
    5. నేను రేపు ఊరికి .............

- ఆటలో 'ఔట్' అయిన విద్యార్థి పై వాక్యంలోని ఖాళీని పూరించాలి.
- ఒక్కొక్కరిచే ఒక్కొక్క వాక్యం పూర్తి చేయించాలి.

*కార్యక్రమంలో ప్రసారమయ్యే పాటను చార్టుపై స్పష్టంగా రాసి తరగతిగదిలో ప్రదర్శించాలి.*

-ః పాట ః-

పల్లవి ః　విహార యాత్రకు వెళ్ళొద్దాం

పిల్లల మర్రిని చూసొద్దాం　॥విహార॥

చరణం ః1.　మహబూబ్‌నగర్ దాపున ఉంది - పిల్లల మర్రని దానికి పేరు

మూడెకరాల  విస్తీర్ణంలో - పచ్చగ మర్రి విస్తరించెను

ఏడు వందల సంవత్సరాలు - దాని వయసని చెప్పేరు

చూడవచ్చిన యాత్రికులెల్లరు - దాని చరితను మెచ్చేరు　॥విహార॥

2.　నిండుగ పారే చక్కని వాగు - వాగు పక్కనే జింకల పార్కు

పక్షుల రక్షణ కేంద్రం ఉంది - పూల మొక్కల పెంపకముంది

శైవ జైన బౌద్ధాలయాలు - నందిపై చెక్కిన నగిషీలు

పురావస్తు ప్రదర్శనశాల - ప్రాచీన శిల్పాలక్కడ కలవు　॥విహార॥

# 10 .లడ్డూ బాధ

1. విషయం ః తెలుగు
2. తరగతిః 3
3. పాఠం పేరుః లడ్డూ బాధ
4. నిర్వహణ సమయం ః 30 నిమిషాలు

*5. బోధనా లక్ష్యాలు*

*విద్యార్థులు :*

- సంభాషణల ద్వారా గేయ సారాంశాన్ని వివరించడం
- గేయాన్ని రాగయుక్తంగా పాడించడం, అభినయింపజేయడం
- పిల్లల్లో హాస్యాన్ని ఆస్వాదించే గుణాన్ని పెంపొందింపజేయడం
- విన్న అంశంపై ప్రశ్నలకు సమాధానాలు చెప్పించడం
- సూచించిన పదార్థాల గురించి మాట్లాడించడం
- సూచించిన వాక్యాలను చదివి తప్పు, ఒప్పులను గుర్తింపచేయడం
- బెల్లంతో చేసే వంటకాల వివరాలు సేకరింపజేయడం, వాటి గురించి రాయించడం
- గేయ సారాంశాన్ని స్వంత మాటల్లో రాయించడం

*6. బోధనాభ్యాసన సామగ్రి*

1. పాఠ్యపుస్తకం 2. పిల్లల నోట్‌బుక్స్ 3. పదాలు రాసి ఉంచిన చీటీలు

4. వాక్యాలు రాసి ఉంచిన చీటీలు

<u>ఆట - 1</u>

- తరగతిలోని పిల్లల పుస్తకాలన్నీ గదిలో ఒక ప్రక్కగా పెట్టించాలి.
- పిల్లలందరినీ వలయాకారంలో నిలబెట్టాలి.
- రేడియో టీచర్ సూచనలకు అనుగుణంగా నిల్చున్నచోటే పిల్లలు పరుగెత్తుతున్నట్లుగా కాళ్ళు కదపాలి.
- 1వ చీటీలో ఇష్టమైన వంటకాలు, 2వ చీటీలో తీయని పండ్లు, 3వ చీటీలో పుల్లని పండ్లు, 4వ చీటీలో కారంతో చేసిన వంటకాలు అని రాసి ఉంచుకోవాలి,
- ఆ చీటీలను మడత పెట్టి విద్యార్థుల మధ్యలో ఉంచాలి
- రేడియో టీచరు సూచనలకు అనుగుణంగా ఒక్కొక్క విద్యార్థిచే ఒక్కొక్క చీటీ తీయించాలి.
- ఆ విద్యార్థిచే చీటీలోని విషయంపై రెండు మూడు వాక్యాలు చెప్పించాలి.

<u>ఆట - 2</u>

- పిల్లలందరూ వృత్తాకారంలో నిలబడి ఉండాలి
- రేడియో టీచర్ చెప్పే వాక్యం వినాలి
- ఆ వాక్యం తప్పయితే పిల్లలు ఉన్నచోట నుండి వెనుకకు దూకాలి
- రేడియో టీచర్ చెప్పిన వాక్యం ఒప్పయితే పిల్లలు ఉన్నచోటు నుండి ముందుకు దూకాలి
- సరిగా దూకని వారు ఆటలో ఓడిన వారి క్రింద లెక్క

*కార్యక్రమంలో నిర్వహించబోయే కృత్యాల నిర్వహణపై అవగాహన కలిగియుండాలి.*

కృత్యం-1

- సంభాషణల ద్వారా విన్న పాఠ్యాంశంపై రేడియో టీచర్ అడిగే ప్రశ్నలకు పిల్లలచే సమాధానాలు చెప్పించాలి.
- పిల్లలు తాము చెప్పిన సమాధానాలను రాజు, లతల సమాధానాలతో సరిపోల్చుకొనేలా చూడాలి.

కృత్యం - 2

- పిల్లలు పాఠ్యపుస్తకంలోని 81వ పేజీ తెరవాలి
- దానిలో 'బుగ్గల లోపల ... నుండి ... ఆపజాలవా?' అన్న పదం వరకు పిల్లలచే చదివించాలి.
- రేడియో టీచర్ అడిగే ప్రశ్నలకు పిల్లలచే సమాధానాలు చెప్పించాలి.

*కార్యక్రమంలో ప్రసారమయ్యే పాటను చార్టుపై స్పష్టంగా రాసి, తరగతి గదిలో ప్రదర్శించాలి.*

పాట

పల్లవిః బ్రహ్మ వద్దకు బెల్లం లడ్డూ
ఉరుకులు పరుగులు తీసింది
లోకంలో తనకొచ్చిన బాధలు
ఏకరువు పెట్టింది ఏడుస్తూ

చరణం ః1 తాతయ్యలకు ముసలమ్మలకు
తానే అలుసయ్యానంది
చిన్నవారికీ పెద్దవారికీ
చిదిమే బుద్ధి ఏలంది

2 ఈగలు చీమలు వాలాయంటే
ఇంగిత జ్ఞానం లేదంది
బుద్ధి గల్గినా పద్ధతి లేని
మనుషుల పనులు తప్పంది

3. బంగరు రంగూ లడ్డూ అంటూ
బ్రహ్మగారు వర్ణించారు
ఎక్కువసేపు ఇక్కడ ఉంటే
నోట్లో వేస్తా నన్నారు

## 11. గాలిపటం

1. విషయం : తెలుగు 2. తరగతి : 3వ

3. పాఠం పేరు : 'గాలిపటం' 4. నిర్వహణ సమయం : 30 ని॥

1. బోధనాలక్ష్యాలు :-

   విద్యార్థులు :

   - సంభాషణల ద్వారా పాఠ్యాంశాన్ని అవగాహన పరచడం.
   - "ఆత్మకథ" ప్రక్రియపై అవగాహన కల్పించడం, పిల్లలు 'ఆత్మకథ' రాసే విధంగా ప్రోత్సహించడం.
   - పాఠ్యసారాంశాన్ని సొంతమాటల్లో చెప్పగల్గుతారు, రాయగల్గుతారు.
   - విన్న అలాగే చదివిన అంశంపై ప్రశ్నలకు సమాధానాలు చెప్పగలుగుతారు.
   - పొడుపు కథలపై అవగాహన పొందుతారు, అలాగే భాషాభాగాలకు ఉదాహరణలు ఇవ్వగలుగుతారు.
   - పాట ద్వారా పాఠ్యసారాంశాన్ని అవగాహన పొంది పాటను సొంతంగా పాడగలుగుతారు.

6. బోధనాభ్యసన సామాగ్రి:-

   1. పాఠ్య పుస్తకం 2. నోటు పుస్తకాలు 3. పెన్నులు / పెన్సిల్లు

   4. తెల్లకాగితాలు 5. పాఠ్య పుస్తకంలోని 90వ పేజీలో ఉన్న 'ఇ' కృత్యంలో ఉన్న పొడుపు కథలను 5 చీటీలపై రాసి ఉంచాలి. 6. 'నామవాచకం' ఈ పదాన్ని 3 కాగితపు చీటీలపైనా, 'సర్వనామం' ఈ పదాన్ని మరో 3 కాగితపు చీటీలపైనా రాసి ఉంచాలి.

   7. 'పాటను' రాసి ఉంచిన చార్టు.

   వీటిని రేడియో పాఠం ప్రసార సమయంలో రేడియో టీచర్ సూచనలు ప్రకారం ఉపయోగించాలి.

ఆట :- వృత్తం చుట్టూ తిరుగుదాం! పొడుపుకథలు, భాషాభాగాలు చెబుదాం!

- రేడియో టీచర్ సూచనలను పాటిస్తూ ఆటను ఆడించాలి.
- పిల్లలను వృత్తాకారంగా ఒకరి చేతులు ఒకరు పట్టుకొని నిల్చోమనాలి.

- మ్యూజిక్ రాగానే చేతులు విడిచి పెట్టకుండా, వృత్తం చుట్టూ తిరగాలి.
- ఆగమన్నప్పుడు ఆగాలి, రేడియో టీచర్ సూచనల ప్రకారం చేయాలి.
- 'ఆటలో' భాషాభాగాలకు ఉదాహరణలు, పొడుపు కథలకు సమాధానాలు ఒక్కొక్క విద్యార్థితో చెప్పించాలి.

కార్యక్రమంలో నిర్వహించబోయే కృత్యాల నిర్వహణపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలి.

**Segment – 4**

కృత్యం 1

- రేడియో టీచర్ అడిగే ప్రశ్నలకు ఒక్కొక్క విద్యార్థితో సమాధానం చెప్పించాలి. రాజు, లతలు చెప్పే సమాధానాలను వినేలా చూడాలి.

కృత్యం 2

- తెలుగు పాఠ్యపుస్తకంలోని 87వ పేజీలోని, నాలగవ పేరాను పిల్లలందరు చదివేలా చూడాలి.
- రేడియో టీచర్ అడిగే ప్రశ్నలకు ఒక్కొక్క విద్యార్థితో సమాధానం చెప్పించాలి.

కార్యక్రమంలో ప్రసారమయ్యే పాటను చార్టుపై స్పష్టంగా రాసి, తరగతి గదిలో ప్రదర్శించాలి.

పాట

పల్లవి : రంగు రంగుల గాలి పటమా!
నింగి నెగిరే గాలిపటమా!
బాలలందరి నేస్తమా!
బాలలందరి నేస్తమా! 'పల్లవి'

చరణం1 : రెక్కలొక్కటి నీకు తక్కువ
చక్కనీ ఓ గాలిపటమా!
పడగ విప్పి ఆడుచుంటే
పాములా కనిపింతువే! 'పల్లవి'

చరణం2 : దారమే ఆధారమైనా
దరికి తప్పగ వత్తువే!
చిక్కు పడినా, ముక్కలైనా!
దక్కకుందువు గాలిపటమా! 'పల్లవి'

# 12.చెట్టు కోరిక

1. విషయం ః తెలుగు
2. తరగతిః 3వ తరగతి
3. పాఠం ః చెట్టు కోరిక
4. సమయం ః 30 ని॥లు

5. బోధనా లక్ష్యాలుః

విద్యార్థులు :

- సంభాషణల ద్వారా పాఠ్యసారాంశాన్ని గ్రహిస్తారు.
- పిల్లల్లో ఊహాత్మక శక్తిని పెంపొందించడం
- చదివిన, విన్న అంశాలను అర్థం చేసుకొని, సొంతం మాటల్లో వ్యక్తీకరించడం.
- అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పించడం/ రాయించడం
- సూచనల ఆధారంగా పదాలను చెప్పడం/ సమాధానాలు చెప్పడం
- ఆట ద్వారా పదజాలాభివృద్ధిని సాధించడం
- పాట ద్వారా పాఠ్యసారాంశాన్ని పూర్తిగా అవగాహన చేసుకోవడం, పాటను సొంతంగా పాడటం.

బోధనాభ్యసన సామాగ్రి

- పాఠ్య పుస్తకం
- నోటు పుస్తకాలు, పెన్నులు/పెన్సిలు, తెల్లకాగితాలు
- పాటను రాసి ఉంచిన చార్టు

ఆట :

- రేడియో టీచర్ సూచనలను పాటిస్తూ ఆటను ఆడించాలి.
- పిల్లలను వృత్తాకారంగా నిల్చోపెట్టాలి.
- మ్యూజిక్ రాగానే పిల్లలు వృత్తం చుట్టూ తిరగాలి. మ్యూజిక్ ఆగగానే పిల్లలు ఆగి పోవాలి.
- రేడియో టీచర్ చెప్పే సంఖ్య ప్రకారం పిల్లలు జతకట్ట మనాలి.
- రేడియో టీచర్ అడిగే ప్రశ్నలకు, తరగతి టీచర్‌చే సూచించిన విద్యార్థులు సమాధానాలు చెప్పించాలి.

❖ కార్యక్రమంలో నిర్వహించబోయే కృత్యాల నిర్వహణపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలి.

సెగ్మెంటు 4.

కృత్యం 1

- రేడియో టీచర్ అడిగే ప్రశ్నలకు, ఒక్కొక్క విద్యార్థితో సమాధానం చెప్పించాలి.
- రాజు మరియు లత చెప్పే సమాధానాలను వినేలా చూడాలి.

కృత్యం 2

- పాఠ్య పుస్తకంలోని 108 వ పేజీలో గల 3 వ పేరాను పిల్లలందరూ చదివేలా చూడాలి.
- రేడియో టీచర్ అడిగే ప్రశ్నలకు, సమాధానాలు చెప్పించాలి.

❖ కార్యక్రమంలో ప్రసారమయ్యే పాటను చార్టుపై స్పష్టంగా రాసి, ప్రసారసమయంలో తరగతిగదిలో ప్రదర్శించాలి.

పాట

పల్లవి : బుజ్జి చెట్టు బుజ్జి చెట్టు ఏడకెళ్తివి
నడక నేర్చి ఊరు వాడ చూసివస్తినీ !
ఊరు వాడ తిరిగి నీవు ఊరకుంటివా?
ఊర కొనక నిప్పులోన కొమ్మ పెడితిని

చరణం: కొమ్మకాలి మంటలొస్తె ఎవరు ఆర్పిరీ ?
గాలి కబురు విన్న వాన ఆర్పెను !
కొమ్మ విరిచి కాయకోస్తే ఎవరు ఆపిరి?
చీమలన్ని కుట్టి వాడ్ని తరిమి కొట్టెను!

చరణం : పోలీసు నిన్ను అడ్డుకొనగ ఎవరు వచ్చిరీ!
కోతులన్ని దాడి చేస్తే పారిపోయెను
బుజ్జి చెట్టు బుజ్జిచెట్టు బుద్ధి వచ్చెనా?
బుద్ధి వచ్చి అడవిలోకి తిరిగి వస్తినీ!

## 13.ఆడుకుందాం

1. విషయం: పరిసరాల విజ్ఞానం 2.తరగతి: 3వ తరగతి
3 పాఠం: ఆడుకుందాం 4. సమయం: 30నిమిషాలు

5. బోధనా లక్ష్యాలు :

విద్యార్థులు :

- ఇంటిలో ఆడుకొనే ఆటలు, ఆట స్థలాల్లో ఆడుకొనే ఆటలు గురించి తెలుసుకుంటారు.
- వివిధ రకాల ఆటలలో ఉపయోగించే ఆటవస్తువుల గురించి తెలుసుకుంటారు
- వివిధ ఆటలకు గల నియమాలను గురించి తెలుసుకుంటారు.
- ఆటలలో గెలుపు, ఓటములు సమానంగా తీసుకోవాలని తెలుసుకుంటారు

6. బోధనాభ్యసన సామాగ్రి :

- పాఠ్యపుస్తకం
- ఆట వస్తువులను తెలిపే చార్టు
- తెల్లకాగితాలు

కార్యక్రమంలో నిర్వహించవలసిన కృత్యములు:
కృత్యం -1 :

- చీటీపై ఇంటిలో ఆడే ఆటలు
  ఆట స్థలంలో ఆడే ఆటలు
  ఒక్కరు కలసి ఆడే ఆటలు
  ఆట వస్తువులు అవసరంలేని ఆటలు
  ఆట వస్తువులు అవసరం ఉన్న ఆటలు అని వ్రాయలి

- చీటీలను మడచి డబ్బాలో వేయాలి
- విద్యార్థులను రెండు గ్రూపులుగా విభజించి, నల్లబల్లకెదురుగా కూర్చోబెట్టండి
- ఒక గ్రూపువారు డబ్బాలోని చీటీని తీసి చదవగానే చదివిన విషయానికి సరైన సమాధానం చెప్పిన వారికి 2 మార్కులు, చెప్పని వారికి 0 మార్కులు ఇవ్వండి
- మార్కులు నల్లబల్లపై నమోదు చేయవలెను
- ఏ గ్రూపు వారు అత్యధిక మార్కులు పొందారో వారిని అభినందించండి
- ఈ విధంగా కృత్యము నిర్వహించవలెను

కృత్యం -2 : చీటీపై క్రికెట్
కబడ్డీ

వాలీబాల్
ఖో ఖో
తొక్కుడు బిళ్ళా
తాడాట  అని వ్రాయాలి

- తరగతిలోని మొత్తం విద్యార్థులను 2 గ్రూపులు చేయ వలెను, ఆ రెండు గ్రూపులకు ఎ,బి అని పేరు పెట్టవలెను.
- తరగతి గదిలో మధ్యలో ఒక పెద్ద వలయం గీయవలెను
- రాసిన చీటీలను మడచి వలయం మధ్యలో వుంచవలెను
- రేడియో టీచరు ఏ గ్రూపువారిని పిలిస్తే ఆ గ్రూపులో ఒక విద్యార్థి, రేడియోలో మ్యూజిక్ వస్తున్నంత సేపు వలయం చూట్టూ పరిగెత్తవలెను
- మ్యూజిక్ ఆగగానే వలయం మద్యనవుంచిన చీటీలలో ఒక చీటీ తీసుకోనవలెను.
- చీటీపై వ్రాసివున్న పేరును బిగ్గరగా చదవవలెను
- చదివిన పిదప ఆ ఆటను ఎలా ఆడతారో అభినయించి చూపాలి
- ఈ విధంగా కృత్యము నిర్వహించవలెను

## పాట

పల్లవి :   బాలలం బాలలం
రేపటి భారత పౌరులం
పాటలు పాడే ఆటలు ఆడే
చిన్నారులం చిన్నారులం

చరణం 1 :   కబడ్డీ అంటే మాకిష్టం
క్యారం బోర్డ్ మాకిష్టం
కబడ్డీ కన్నా, క్యారం కన్నా
క్రికెట్ అంటే మాకిష్టం   //బాలలం//

చరణం 2:   చెస్ అంటే మాకిష్టం
ఖో ఖో అంటే మాకిష్టం
చెస్ కన్నా ఖో ఖో కన్నా
దాగుడు మూతలు మాకిష్టం  //బాలలం//

చరణం 3:   ఆటలు అంటే మాకిష్టం
పాటలు అంటే మాకిష్టం
ఆటల పాటల కన్నా
కలిసుండడమే మాకిష్టం  //బాలలం//

# 14.మనం ఏమేమితింటాం

| | |
|---|---|
| 1. విషయం: పరిసరాల విజ్ఞానం | 2.తరగతి: 3వ తరగతి |
| 3 పాఠం: మనం ఏమేమితింటాం | 4. సమయం: 30నిమిషాలు |

5. బోధనా లక్ష్యాలు : విద్యార్థులు :

- మనం ఆహారం ఎందుకు తినాలో తెలుసుకుంటారు
- మనం తినే ఆహారం ఎక్కడినుంచి వస్తుందో తెలుసుకుంటారు
- మొక్కలనుంచి,జంతువులనుంచి లభించు ఆహార పదార్థాల గురించి తెలుసుకుంటారు
- ఆహారాన్ని ఎందుకు వండి తినాలో తెలుసుకుంటారు

6. బోధనాభ్యసన సామాగ్రి :

- పాఠ్యపుస్తకం
- మొక్కలు, జంతువుల నుండి లభించు ఆహార పదార్థాల చార్టు
- వివిధ వంటకాల చార్టు

7. కార్యక్రమంలో నిర్వహించవలసిన కృత్యములు:

కృత్యం -1 :

కొన్ని ఫ్లాష్ కార్డులను తీసుకొని ఒక్కొక్క దానిపై ఒక్కొక్క పదం చొప్పున ఈ క్రింది పదాలు రాసి ఉంచాలి

1. పూరీ 2. సపోటా 3. ఖర్జూరం 4. గుడ్డు 5. కోడి మాంసం 6. చెరకు 7. బెండకాయ 8. బాదం పప్పు 9. వంకాయ 10 బత్తాయి 11 పాయసం 12. నిమ్మరసం 13. మామిడి కాయ 14. కంద 15. బచ్చలి 16. అరటికాయ అనే పదాలు రాయాలి.

- విద్యార్థులందరినీ రెండు జట్లుగా విభజించాలి
- ఒక జట్టుకు రామచిలుక అని; మరొక జట్టుకు జాంపండు అని పేర్లు పెట్టాలి
- రేడియో టీచర్ చెప్పిన పదం రాసి ఉన్న ఫ్లాష్ కార్డును ఒక జట్టు వారికి చూపించాలి
- వారు అందులో రాసి ఉన్న పదార్థం వండితింటారా? వండకుండా తింటారా? అనే విషయం చెప్పాలి.
- సరియైన సమాధానం చెప్పిన గ్రూపుకు 1 మార్కు కేటాయించాలి.

కృత్యం - 2 : ఆట : కార్యక్రమంలో నిర్వహించబోయే ఆటపై అవగాహన కలిగియుండాలి.

ఆట ఆడించే విధానం :

- పిల్లలందరినీ వృత్తాకారంలో కూర్చో బెట్టాలి
- వారిలో ఒకరికి డస్టరుగానీ, చేతి రుమాలు గాని ఇవ్వాలి

- రేడియోలో మ్యూజిక్ వస్తున్నంతసేపు పిల్లలు ఆ డస్టరును లేదా చేతి రుమాలును ఒకరి నుండి మరొకరికి మార్చుకుంటూ ఉండాలి.
- రేడియోలో మ్యూజిక్ ఆగే సమయానికి అది ఎవరి చేతిలో ఉంటే వారు అవుట్ అయినట్లు
- రేడియో టీచర్ చెప్పిన పదార్థం ఏ మొక్క నుండి లభిస్తుందో అవుటైన విద్యార్థి చెప్పాలి
- ఇలా రేడియో టీచర్ సూచనలకు అనుగుణంగా ఒకరి తరువాత మరొకరిచే ఆటను ఆడిస్తూ కృత్యాన్ని నిర్వహించాలి

కార్యక్రమంలో వినిపించబోయే పాటను పెద్ద అక్షరాలతో ఒక చార్టుపై రాసి, ప్రసార సమయంలో పిల్లలందరికీ కనిపించేలా తరగతి గదిలో ప్రదర్శించాలి.

<u>పాట</u>

పల్లవి : పనులు ఎన్నో చేయాలంటే
మనకు శక్తి కావాలి
శక్తి మనకు రావాలంటే
చక్కని ఆహారం తినాలి //2//

ఆరోగ్యంగా ఉండాలంటే
ఆకు కూరలే తినాలి
ఉత్సాహంగా ఉండాలంటే
తాజా పళ్ళనే తినాలి // పనులు ఎన్నో//

ఆకు కూరలు కావలంటే
పచ్చని మొక్కలు పెంచాలి
పాలు మాంసం కావాలంటే
పెంపుడు జంతువులు పెంచాలి // పనులు ఎన్నో//

## 15.ఎవరేం పని చేస్తారు

1. విషయం: పరిసరాల విజ్ఞానం 2.తరగతి: 3వ తరగతి
3 పాఠం: ఎవరేం పని చేస్తారు 4. సమయం: 30నిమిషాలు

5. బోధనా లక్ష్యాలు : విద్యార్థులు :

- కుటుంబ సభ్యులు ఇంట్లో చేసే పనులు గురించి పిల్లలు తెలుసుకొంటారు.
- వివిధ వృత్తి పనులు గురించి తెలుసుకుంటారు.
- వివిధ వృత్తులను గౌరవించడం నేర్చుకొంటారు
- బడిఈడు పిల్లలు బడిలోనే ఉండాలని తెలుసుకొంటారు.

6. బోధనాభ్యసన సామాగ్రి :

- పాఠ్యపుస్తకం,కులవృత్తుల చార్టు
- వివిధ వృత్తుల పనిముట్లు చార్టు
- పని చేసే పిల్లల చార్టు
- ఆదాయాన్నిచ్చే పనుల చీటీలు
- ఆదాయాన్నివ్వని పనుల చీటీలు

8. కార్యక్రమంలో నిర్వహించవలసిన కృత్యములు:

కృత్యం -1 :

చీటీలపై అమ్మ వంట చేయడం
పండ్లు అమ్మకం
భోజనం చేయడం
పాలు అమ్మడం
బట్టలు కుట్టడం
డాక్టరు
బస్ డ్రైవరు
చదువుకోవడం
కుండీలు చేయడం
మొక్కలకు నీళ్ళు పోయడం
ఆటలు ఆడడం అని రాసుకొని ఉంచుకోవాలి.

- చీటీలను మడిచి ఈ డబ్బాలో వేయాలి.
- నల్లబల్లపై ఒక ప్రక్కన ఆదాయాన్నిచ్చేపనులు,రెండవ ప్రక్కన ఆదాయాన్నివ్వని పనులు అని వ్రాయాలి.
- పిల్లలను గుండ్రంగా నిలబెట్టండి - మద్యలో చీటీలుంచిన డబ్బాను బాగా కలిపి ఉంచండి.

- రేడియోలో మ్యూజిక్ వస్తున్నంతసేపూ "పిల్లలు బడిలో పెద్దలు పనికి" కలసి మెలసి పయనిద్దాం" అంటూ తిరుగుతుండాలి.
- రేడియోలో మ్యూజిక్ ఆగగానే అందరూ ఒకరితర్వాతఒకరు చీటీలు తీసుకోవాలి
- చీటీలు చదివి టీచరు నల్లబల్లపై రాసిన ఆదాయాన్నిచ్చేపనులు,ఆదాయాన్నివ్వని పనులు వద్దకు వెళ్లాలి.
- ఆదాయాన్నిచ్చేపనులు,ఆదాయాన్నివ్వని పనులు విద్యార్థులకు ఎదురెదురుగా నిలబెట్టాలి.
- ఆదాయాన్నిచ్చే పనులలో ఒక విద్యార్థి ముందుకు వచ్చి తన పేరు, తను చేసే వృత్తి పేరు చెప్పాలి అభినయించాలి.
- అదే విధంగా ఆదాయాన్నివ్వని పనులలో ఒక విద్యార్థి ముందుకు వచ్చి తన పేరు తను చేసే వృత్తి పేరు చెప్పాలి, అభినయించాలి.
- ఈ విధంగా కృత్యము నిర్వహించాలి.

కృత్యం - 2 :

- పరిసరాల విజ్ఞానం పాఠ్యపుస్తకంలోని 17 వ పేజీ తీయించాలి.
- పెన్ను లేదా పెన్సిలు సిద్దంగా ఉంచుకోవాలి.

పాట

పల్లవి : ఆనందంగా ఉండాలంటే
అందరూ పనులు చేయాలి
సులువుగా పనులు కావాలంటే
సమన్వయంతో సాగాలి //2//

చరణం: అవసరాలు తీరాలంటే
వృత్తి నిపుణులు కావాలి
గ్రామాలు అభివృద్ధి చెందాలంటే
అన్ని వృత్తులవారు ఉండాలి //ఆనందంగా//

క్షవరం మనకు కావాలంటే
మంగలి వారు ఉండాలి
కలప పని చేయాలంటే
వడ్రంగి వారు ఉండాలి // ఆనందంగా//
చక్కని కుండ కావాలంటే
కుమ్మరి వారు ఉండాలి
చక్కని చికిత్స కావాలంటే
డాక్టరు మనకు కావాలి //ఆనందంగా//

## 16.ఆహారపు అలవాట్లు

1. విషయం: పరిసరాల విజ్ఞానం 2.తరగతి: 3వ తరగతి
3 పాఠం: ఆహారపు అలవాట్లు 4. సమయం: 30నిమిషాలు

---

5. బోధనా లక్ష్యాలు : విద్యార్థులు :

- వివిధ ప్రాంతాలలో గల తినే ఆహార పదార్థాల గురించి తెలుసుకుంటారు
- ఆహారం తినేముందు, తిన్న తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలుసుకుంటారు
- వయసును బట్టి తినే ఆహారపదార్థాల గురించి తెలుసుకుంటారు.
- కుటుంబ సభ్యులందరు ఎప్పుడెప్పుడు ఎందుకు కలిసి తినాలో తెలుసుకుంటారు.

6. బోధనాభ్యసన సామాగ్రి :

- పాఠ్యపుస్తకం, తినే ఆహార పదార్థాల చార్టు
- పక్షులు, జంతువులు తినే ఆహార పదార్థాల చార్టు

7. కార్యక్రమంలో నిర్వహించవలసిన కృత్యములు:

కృత్యం -1 : ఆట : కార్యక్రమంలో నిర్వహించబోయే ఆటపై అవగాహన కలిగియుండాలి
ఆట ఆడించే విధానం :

- నోట్ బుక్ సైజులో ఉండే 5 చార్టు ముక్కలు తీసుకోవాలి.
- ఒక్కొక్క చార్టు ముక్కపై ఒక్కొక్క పదం చొప్పున ఈ క్రింది పదాలు పెద్దవిగా రాయాలి
  1. వరి అన్నం 2.జొన్న 3. రొట్టె 3. రాగి అంబలి 4. చేపల కూర 5. జావ
- ఈ చార్టు ముక్కలను పిల్లలందరికీ కనిపించేలా తరగతిగదిలో టేప్ సహాయంతో ప్రక్కప్రక్కనే అంటించాలి.
- తరగతి లోని ఒక విద్యార్థిని పిలిచి అతనికి ఒక పేపరు బంతిని ఇవ్వాలి.
- ఆ విద్యార్థి గోడపై అంటించి ఉన్న చార్టు ముక్కలపై రాసి ఉన్న ఆహార పదార్థాల పేర్లను చదువుకోవాలి.
- తాను ఇంతవరకు తినని ఆహార పదార్థం పేరు రాసి ఉన్న చార్టు ముక్కపైకి పేపరు బంతిని విసరాలి.ఆ పదార్థం పేరు చెప్పాలి.
- ఇలా ప్రతిసారీ విద్యార్థులను మార్చుతూ కృత్యాన్ని నిర్వహించాలి.

కృత్యం :2

- పాఠ్యపుస్తకంలోని 76 వ పేజీ తెరవాలి
- దానిలో 6 వ అంశంలోని ఆహారపు అలవాట్లు గురించి రేడియో టీచర్ ప్రశ్నలు అడుగుతారు.
- ఒక్కొక్క విద్యార్థిచే సమాధానం చెప్పించాలి.
- ఆ విద్యార్థికి అలవాటు ఉంటే బ్రాకెట్ లో టిక్ ( ) చేయాలి
- ఒకరి తరువాత మరొకరిచే రేడియో టీచర్ సూచనలకు అనుగుణంగా కృత్యాన్ని నిర్వహించాలి.

కార్యక్రమంలో వినిపించబోయే పాటను ఒక చార్టుపై పెద్ద అక్షరాలతో రాసి, పిల్లలందరికీ కనిపించేలా తరగతి గదిలో ప్రదర్శించాలి.

### పాట

పల్లవి : ప్రాంతాలెన్నో మనకున్నా
జీవులెన్నో రకాలున్నా
పండే పంటల నేపథ్యంగా
అనేక ఆహారపు అలవాట్లు

చరణం 1: ఎన్నో పనులు మనకున్నా
కలిసితినడమే ఐక్యతా భావం
సమయ సందర్భం ఏదైనా
చక్కని ఆహారపు అలవాట్లే ఉత్తమం //ప్రాంతాలెన్ని//

చరణం 2: సముద్ర ప్రాంత ప్రజలేమో
చేపలు ఎక్కువ తింటారు
అటవి ప్రాంత ప్రజలేమో
దుంపలు, పళ్ళు తింటారు // ప్రాంతాలెన్ని//

చరణం 3: ఉత్తర భారత ప్రజలేమో
గోధుమ జొన్న రొట్టెలు తింటారు.
దక్షిణ భారత ప్రజలేమో
వరి అన్నం మాత్రమే తింటారు //ప్రాంతాలెన్ని//

## 17.కుటుంబము

1. విషయం: పరిసరాల విజ్ఞానం — 2.తరగతి: 3వ తరగతి
3 పాఠం: కుటుంబము — 4. సమయం: 30నిమిషాలు

5. బోధనా లక్ష్యాలు : విద్యార్థులు :

- కుటుంబము అంటే ఏమిటో అవగాహన చేసుకుంటారు
- కుటుంబ సభ్యుల మధ్యగల బంధుత్వాల గురించి తెలుసుకుంటారు.
- కుటుంబ సభ్యులతో గల పోలికలను తెలుసుకుంటారు.
- వివిధ కుటుంబాలలో గల సభ్యుల గురించి సమాచారాన్ని సేకరిస్తారు
- వివిధ పోలికలతో ఉన్న పిల్లల బొమ్మలు గీస్తారు.
- ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఏ విధంగా తోడ్పాటునందించాలో తెలుసుకుంటారు.
- వారి వంశ వృక్షం గురించి తెలుసుకుంటారు.

6. బోధనాభ్యసన సామాగ్రి :

- పాఠ్యపుస్తకం, చీటీలు , వంశ వృక్ష చార్టు, చేతి రుమాలు

7. కార్యక్రమంలో నిర్వహించవలసిన కృత్యములు:

కృత్యం -1 : ఆట :

- విద్యార్థులందరినీ తరగతి గది మధ్యలో గుండ్రంగా నిలబెట్టాలి.
- వారి మధ్యలో ఒక విద్యార్థిని నిలబెట్టి చేతిరుమాలుతో అతని కళ్ళకు గంతలు కట్టాలి.
- రేడియోలో మొదటి సారి మ్యూజిక్ రాగానే గుండ్రంగా నిలబడిన విద్యార్థులు అందరూ వృత్తాకారంలో గుండ్రంగా పరుగెత్తాలి.
- రెండవసారి మ్యూజిక్ వినిపించగానే కళ్ళకు గంతలు కట్టిన విద్యార్థి వృత్తంలో నిలబడియున్న విద్యార్థులను తాకి వారు ఎవరో గుర్తించాలి.
- ఎంతమందిని సరిగా గుర్తిస్తాడో అతనికి అన్ని పాయింట్లు (మార్కులు) ఇవ్వాలి.
- ఇదే విధంగా ప్రతిసారీ వేరు వేరు విద్యార్థులచే చేయించాలి.
- రేడియో ప్రసారం అనంతరం ఆటను కొనసాగించాలి.

కృత్యం :2

- విద్యార్థులందరికీ తెల్ల కాగితాలు ఇవ్వాలి.
- ప్రతి  విద్యార్థి వారి కుటుంబంలోని సభ్యుల పేర్లను తెల్లకాగితంపై రాయాలి.
- వారు రాసిన పేర్లకు ఎదురుగా విద్యార్థికి వారు ఏమవుతారో రాయాలి.
- విద్యార్థి వారి కుటుంబ సభ్యులలో ఎవరి పోలికలతో ఉంటారో రాయాలి.
- ప్రసారానంతరం వాటిని పరిశీలించి తప్పులుంటే సరిదిద్దాలి.

ఈ కార్యక్రమంలో నిర్వహించబోయే పాటను ముందుగానే ఒక చార్టుపై రాసి, ఆ పాట పిల్లలందరికీ కనిపించేలా తరగతి గదిలో ప్రదర్శించాలి.

పాట

పల్లవి: కుటుంబమండీ - కుటుంబం
అనుబంధాలకు - ఇది నిలయం
పిల్లా పాపల - పిన్నా పెద్దల
ఆనందాలకు -ఇది నిలయం

చరణం: అమ్మ నాన్నతో బాటు ఇద్దరు పిల్లలుండే కుటుంబం
చిన్న కుటుంబం - అది చిన్న కుటుంబం
అమ్మ నాన్నతో బాటు బామ్మ తాతలుండే కుటుంబం
పెద్ద కుటుంబం - అది పెద్ద కుటుంబం //కుటుంబమండీ//

చరణం : ఎవరికి ఎవరు ఏమవుతారో
తెలపడమే బంధుత్వం
వృద్ధులు, ప్రత్యేకవసరాలు గల పిల్లలకై
సేవ చేయడం మానవత్యం //కుటుంబమండీ//

## 18.మన చుట్టూ ఉన్న మొక్కలు

| | |
|---|---|
| 1. విషయం: పరిసరాల విజ్ఞానం | 2.తరగతి: 3వ తరగతి |
| 3 పాఠం: మన చుట్టూ ఉన్న మొక్కలు | 4. సమయం: 30నిమిషాలు |

5. బోధనా లక్ష్యాలు : విద్యార్థులు :

- ఇళ్ళలో పెంచుకొనే మొక్కలను గురించి తెలుసుకుంటారు.
- వివిధ రకాల చెట్లను గురించి తెలుసుకుంటారు.
- చెట్ల వలన ఉపయోగాలను తెలుసుకుంటారు
- నీటి మొక్కలు, ఎడారి మొక్కలను గురించి తెలుసుకుంటారు.

6. బోధనాభ్యసన సామాగ్రి :

- వివిధ రకాల మొక్కలు (పూలు,కూరగాయల) గల చార్టు
- వివిధ రకాల వృక్షాల చార్టు
- నీటి మొక్కలు, ఎడారి మొక్కలు గల చార్టు
- పాఠ్యపుస్తకం, బంతి, తెల్ల కాగితములు, కలర్ పెన్సిల్స్/స్కెచ్ పెన్స్

7. కార్యక్రమంలో నిర్వహించవలసిన కృత్యములు:

కృత్యం -1 : ఆట :

- విద్యార్థులను నాలుగు గ్రూపులుగా చేయవలెను.
- ప్రతి గ్రూపుకు 4 తెల్ల కాగితములు ఇవ్వవలెను.
- రేడియోలో 1 నిముషము మ్యూజిక్ వస్తుంది.
- మ్యూజిక్ వచ్చే సమయంలో ప్రతీ గ్రూపువారు పూలు పూసే మొక్కల పేర్లు వ్రాయాలి.
- అదే విధముగా పండ్లు కాసే మొక్కలపేర్లు,నీడనిచ్చే మొక్కల పేర్లు కలపనిచ్చే మొక్కల పేర్లు వ్రాయవలెను
- ప్రసారానంతరం ఏ గ్రూపువారు ఎక్కువ వ్రాసినారో, ఆ గ్రూపునుఅ అభినందించవలెను

కృత్యం :2

- పాఠ్యపుస్తకములోని 46 వ పేజి తీయించవలెను.

- 46 వ పేజీలో ఉన్న గులాబి, మందార బొమ్మలకు రేడియోలో మ్యూజిక్ వస్తున్నపుడు రంగులు వేయించవలెను.

ఆట:

- ఒక చిన్న ప్లాస్టిక్ బంతిని తీసుకొన వలెను.
- బంతిపై చుట్టుటకు సరిపడు పేపర్లు తీసుకొన వలెను
- ఒకో పేపరుపై,కలబంద, తామర,వంగ బీర,గులాబీ అని వ్రాసి బంతిపై చుట్టాలి.
- రేడియోలో మ్యూజిక్ వస్తున్నంతసేపు బంతి ఒకరి చేతినుండి మరొకరి చేతికిమారుతుండాలి.
- మ్యూజిక్ ఆగినపుడు బంతి ఎవరిచేతిలో ఉంటే వారు పై కాగితమును తీసి అందు వ్రాసివున్నదానిని బిగ్గరగా చదవాలి.
- దాని గురించి 2 లేదా 3 వాక్యాలు చెప్పాలి.

## పాట

పల్లవి: మొక్కలు ఎన్నో రకాలు ఎన్నెన్నో రకాలు
అందులో కొన్ని పూల మొక్కలు
మామిడి,ఆపిల్ పండ్ల మొక్కలు
కలువ,తామర,నీటి మొక్కలు

చరణం: ఇల్లు అందంగా ఉండాలంటే
చక్కనికలప కావాలన్నా
పచ్చని కూరగాయాలు తినాలన్నా
పచ్చని చెట్లను పెంచాలి //మొక్కలు//
గాలి స్వచ్ఛంగా ఉండాలంటే
మొక్కలు మనం నాటాలి
మానవ మనుగడ సాగాలంటే
చెట్లను మనం కాపాడాలి //మొక్కలు//

## 19.జంతువులు వాటి నివాసాలు

1. విషయం: పరిసరాల విజ్ఞానం 2.తరగతి: 3వ తరగతి
3 పాఠం: జంతువులు వాటి నివాసాలు 4. సమయం: 30నిమిషాలు

5. బోధనా లక్ష్యాలు : విద్యార్థులు :

- నేల మీద, నీటిలోను,చెట్లపైన నవసించే జంతువులు పక్షుల గురించి తెలుసుకుంటారు
- పెంపుడు జంతువుల గురించి తెలుసుకుంటారు
- వలస పక్షుల గురించి తెలుసుకుంటారు
- జంతువులపట్ల దయతో వ్యవహరించాలని తెలుసుకుంటారు.
- వివిధ రకాల కీటకాల గురించి తెలుసుకుంటారు.

6. బోధనాభ్యసన సామాగ్రి :

- పాఠ్యపుస్తకం, జంతువుల,పక్షుల నివాసాల చార్టు
- పెంపుడు జంతువుల చార్టు
- వివిధ రకాల కీటకాల చార్టు, తెల్ల కాగితములు, గూడు,గుహ, పుట్ట పొదల ఫ్లాష్ కార్డులు

7. కార్యక్రమంలో నిర్వహించవలసిన కృత్యములు:

కృత్యం -1

- విద్యార్థులను ముగ్గురు చొప్పున జట్టుగా కూర్చోబెట్టాలి
- ప్రతి జట్టుకు తెల్ల కాగితములు ఇవ్వవలెను.
- విద్యార్థులు పెన్ను లేదా పెన్సిల్ వారి వద్ద సిద్ధంగా ఉంచుకోవలెను.
- పాఠ్యపుస్తకం 32 వ పేజిలో చూపిన విధంగా కాగితాన్ని మూడు భాగాలుగా మడత పెట్టవలెను నిముషము మ్యూజిక్ వస్తుంది.
- రేడియో మ్యూజిక్ వస్తుంటుంది ప్రతి గ్రూపులోను మొదటి విద్యార్థి మొదటి మడతపై తనకు నచ్చిన జంతువు తల మెడ బొమ్మ గీయవలెను,
- గీచిన భాగాన్ని మడచి రెండవ విద్యార్థికి ఇచ్చి నచ్చిన జంతువు మొండెం బొమ్మ గీయవలెను.
- గీచిన భాగాన్ని మడచి మూడవ విద్యార్థికి ఇచ్చి, నచ్చిన జంతువు కాళ్ళు గీయవలెను

- మొత్తం కాగితం విప్పి చూస్తే వింత జంతువు రడీ.

కృత్యం :2 ఆట:

- గూడు, గుహ,బొరియ,పుట్ట, పొద బొమ్మలున్న ఫ్లాష్ కార్డులు తరగతి గదిలో అక్కడక్కడ అతికించవలెను.
- విద్యార్థులను రెండు గ్రూపులుగా చేయవలెను
- 2 గ్రూపుల విద్యార్థులను నల్లబల్ల దగ్గర నిలబెట్ట వలెను.
- మొదటి గ్రూపులోని విద్యార్థి అతికించిన చిత్ర పటాలలో గల నివాస స్థానంకు సంబంధించిన జీవి పేరు నల్లబల్లపై రాయాలి.
- రెండవ గ్రూపులోని విద్యార్థులందరు నల్లబల్లపై రాసిన జీవికి సంబంధించిన నివాసస్థానం ఉన్న చిత్ర పటం వద్దకు వెళ్ళాలి ఒక గ్రూపు వారు నివాస స్థానంకు సంబంధించిన పేరు నల్లబల్లపై వ్రాస్తే మరొక గ్రూపు వారు ఆ నివాస స్థానం ఉన్న చిత్ర పటం వద్దకు వెళ్ళాలి.

## పాట

పల్లవి : బాలల్లారా పాపల్లారా

పక్షుల,జంతువుల నివాసాలపై

చక్కని పాట విందాము

చక్కగా చదువుకుందాము //2//

చరణం: పక్షులన్నీ గూళ్ళలోనే నివాసం

ఎలుకలన్నీ బొరియలోనే నివాసం

సింహాలన్నీ గుహల్లోనే వనవాసం

సేద దీరును సంతోషంగా కలకాలం //బాలల్లారా//

చరణం: పక్షుల గుంపును చూశారా ఆకాశంలో

అవి ఎగురుతుంటే మనకెంతో ఆనందం

ఆహారానికి ,పరిసరాలకు వాటి ప్రయాణం

అవేనండి వలస పక్షులు వలస పక్షులు //బాలల్లారా//

చరణం: పెంపుడు జంతువులపై
ప్రేమతో ఉండండి
జంతువుల మేలుకై

దయతో మెలగండి //బాలల్లారా//

## 20.మన గ్రామం

1. విషయం: పరిసరాల విజ్ఞానం 2.తరగతి: 3వ తరగతి
3 పాఠం: మన గ్రామం 4. సమయం: 30నిమిషాలు

5. బోధనా లక్ష్యాలు : విద్యార్థులు :

- మన గ్రామం ఏమిటో తెలుసుకుంటారు.
- గ్రామంలో ఉండే సమస్యల గురించి తెలుసుకుంటారు.
- గ్రామ పంచాయితి విధుల గురించి తెలుసుకుంటారు.
- గ్రామానికి గల రవాణా సౌకర్యాల గురించి తెలుసుకుంటారు.
- గ్రామంలో గల వివిధ వృత్తుల వారి గురించి తెలుసుకుంటారు.

6. బోధనాభ్యసన సామాగ్రి :

1.సామాజిక సంస్థలపేర్లు, వాటి విధులు రాయబడిన చార్టు
2. సామాజిక సంస్థల పేర్లు రాయబడిన చీటీలు
3. పాఠ్యపుస్తకం
4. గ్రామంలోగల ప్రార్థనామందిరాల చార్టు

7. కార్యక్రమంలో నిర్వహించవలసిన కృత్యములు:

కృత్యం -1 :- ఒక చార్టులో క్రింది విధంగా రాసి పెట్టుకొని కృత్యం చేసే సమయంలో బోర్డుపై అంటించాలి.

| సామాజిక సంస్థలు | | వాటి విధులు |
|---|---|---|
| 1. గ్రామ పంచాయితీ | ( ) | ఎ. నీటిని నిల్వ చేసేది |
| 2. పోస్టాఫీసు | ( ) | బి. డబ్బును దాచే స్థలం |
| 3. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం | ( ) | సి. పశువులకు వైద్యం చేసేది |
| 4. పశు వైద్యశాల | ( ) | డి. చదువు నేర్పే స్థలం |
| 5. బ్యాంకు | ( ) | ఉత్తరాలను చేరవేయడం |
| 6. పాఠశాల | ( ) | దేవుడు ఉండే స్థలం |
| 7. నీళ్ళ ట్యాంకు | ( ) | మనుషులకు వైద్యం చేసేది |
| 8. ప్రార్థనా మందిరం | ( ) | వీధులు శుభ్రం చేయడం |

కృత్యం :2 ఆట:

ఆట ఆడించే విధానంపై అవగాహన కలిగియుండాలి

ఆట ఆడించే విధానం :

- తెల్ల కాగితాన్ని 8 చీటీలుగా చించి, ఒక్కొక్క చీటీపై ఒక్కొక్క సామాజిక సంస్థ పేరును రాయాలి.

- ఇలా 3 సెట్లు చీటీలను సిద్ధంగా ఉంచుకోవాలి

- ఆ మూడు సెట్ల చీటీలలో ఒక దానిని నల్లబల్ల వద్ద; రెండవ సెట్ చీటీలను తరగతి గది మధ్యలో, మూడువ సెట్ చీటీలను తరగతి గదిలో చివరన ఉంచాలి.
- ఆ మూడు సెట్ల చీటీలను అభిముఖంగా విద్యార్థులను రెండువరుసలలో నిలబెట్టాలి.
- రేడియో టీచర్ ఏదైనా ఒక సామాజిక సంస్థ పేరు చెపుతుంది.
- రెండు వరుసలలోని విద్యార్థులు మూడు సెట్లలో గల ఆ సామాజిక సంస్థ పేరు గల చీటీని వెదికి టీచర్‌కి ఇవ్వాలి.
- రేడియోలో గంట శబ్ధం వినిపించగానే వెదకడం ఆపివేయాలి.
- చీటీలను వెదికే సమయంలో పిల్లల మధ్య తోపులాట జరుగకుండా చూడాలి.

<u>పాట</u>

పల్లవి : గ్రామాలన్నింటిలో ప్రత్యేకం
మన రంగాపురం గ్రామం
సకల సేవల సౌకర్యం
సమస్త పల్లెలకు ఆదర్శం //2//

చరణం : చిన్న చిన్న కొండలతో
నదీనీరు సాగుతుండగా
ప్రకృతిమాత ఒడినిండగా
పచ్చదనంతో పర్వసించెనుగా //గ్రా//

చరణం : కష్టనష్టాలు ఎన్నున్నా
ఒకరి కొకరు తోడుగా
పగలు రాత్రి ఎప్పుడైనా
సమన్వయంలో సాగెనుగా //గ్రా//

చరణం: అనేక వృత్తుల వారున్నా
భిన్న కులాలు ఎన్నున్నా
గ్రామాభివృద్ధికై ఐక్యతాభావం //గ్రా//

## 21.రకరకాల ఇళ్లు

1. విషయం : పరిసరాల విజ్ఞానం
2. తరగతి: 3వ తరగతి
3. పాఠం : రకరకాల ఇళ్లు
4. సమయం : 30 ని॥లు
5. బోధనా లక్ష్యాలు:

   విద్యార్థులు :

   1. ఇంటి ఆవశ్యకతను గురించి తెలుసుకుంటారు
   2. ఇళ్ళ రకాల గురించి తెలుసుకుంటారు
   3. వివిధ ప్రాంతాలలో గల రకరకాల ఇళ్ళు, అపార్ట్‌మెంట్‌లు, పైకప్పుల గురించి తెలుసుకుంటారు

6. బోధనాభ్యసన సామాగ్రి

   2. చీటీలు (లేదా) కార్డులు
   3. వివిధ రకాల ఇండ్లనమూనా / చార్టు
   4. పాఠ్యపుస్తకం
   5. సుద్దముక్క

   పై బోధనాభ్యసన సామాగ్రిని సిద్ధంగా ఉంచుకొని రేడియో టీచర్ సూచనలకనుగుణంగా వినియోగించాలి.

7. ఆట - కృత్యం

   ఈ కార్యక్రమంలో నిర్వహించబోయే కృత్యాల నిర్వహణపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలి.

   a) <u>ఆట</u>

   - చీటీలు లేదా కార్డులపై క్రింది విషయాలు రాయాలి.

     (1) పెంకుటిల్లు

     (2) గుడిసె

     (3) రేకుల ఇల్లు

(4) RCC డాబా

(5) నేల

(6) ఇసుక

(7) రాయి

(8) కంకర

(9) సిమెంట్

(10) కిటికి

(11) తలుపు

(12) పైకప్పు

- తరగతిలోని విద్యార్థులందరిని 2 గ్రూపులు చేయాలి. రెండు గ్రూపులను తరగతి మధ్యలో ఎదురెదురుగా నిలబెట్టాలి.
- నిలబెట్టిన 2 గ్రూపుల మధ్య ఒక వలయాన్ని గీయాలి.
- ఆ వలయంలో రాసిన చీటీలు లేదా కార్డులను వేయాలి
- రెండు గ్రూపులలోని ఒక్కో విద్యార్థిని పిలిచి టీచర్ రెండు వస్తువుల పేర్లు చెప్పాలి
- ఆ విద్యార్థులు టీచర్ చెప్పిన రెండు విషయాలకు సంబంధించిన కార్డులను వలయం నుండి తీసి టీచర్‌కు ఇవ్వాలి.
- ఏ గ్రూపు విద్యార్థి ముందుగా ఇస్తే ఆ గ్రూపువారు గెలిచినట్లుగా భావించాలి.

**b)** కృత్యం

- తరగతిలోని పిల్లలందరూ కొద్దిగా దూరందూరంగా నల్లబల్లముందర కూర్చోవాలి.
- తర్వాత పిల్లలందరూ వారి స్కూల్ బ్యాగు నుండి ఏదైనా ఒక పుస్తకంగాని లేదా నోట్‌బుక్‌గాని తీసుకోవాలి.
- పిల్లలు వారు తీసుకున్న పుస్తకం లేదా నోట్‌బుక్‌ను వారి స్కూల్‌బ్యాగుపై పెట్టాలి. దానిపై వారి దగ్గర ఉన్న పెన్సిల్ లేదా పెన్నును తీసుకోవాలి.
- ఆ పెన్ను లేదా పెన్సిల్‌ను స్కూల్‌బ్యాగుపై పెట్టిన నోట్‌బుక్‌పై పెట్టాలి. పెన్ను లేదా పెన్సిల్ నోట్‌బుక్‌పై నుండి జారడం గమనించాలి.
- తర్వాత పిల్లలందరూ వారి దగ్గర ఉన్న స్కూల్ బ్యాగుకు వారి దగ్గర ఉన్న నోట్‌బుక్‌ను తాకిస్తూ ఏటవాలుగా పెట్టాలి.

- ఏటవాలుగా పెట్టిన నోట్‌బుక్‌పై నుండి పెన్సిల్ (లేదా) పెన్నును ఉంచితే అది జారిపోవడం పిల్లలూ గమనించాలి. దీని వలన పిల్లలందరూ ఇంటి కప్పులు ఏటవాలుగా ఉంటే నీరు కిందికి జారిపోతుంది అనే విషయాన్ని గమనించాలి.
- పై విధంగా కృత్యాన్ని తరగతిలోని విద్యార్థులందరిచే నిర్వహింపచేయాలి.

**8.** పాట

ఈ కార్యక్రమంలో ప్రసారమయ్యే పాటను చార్టుపై స్పష్టంగా రాసి తరగతిగదిలో ప్రదర్శించాలి.

<u>పాట</u>

పల్లవిః

ఇల్లుంటేనే ఆనందం
అది లేకుంటే వనవాసం
ఇల్లే మనిషికి సౌకర్యం
అదే మనకు నివాసం ||2||

చరణం-1

ఎండా, వానా చలి ఏదైనా
రక్షణ నిచ్చును ప్రతి నిత్యం
పేద, గొప్ప తేడాలున్నా
ఇల్లుంటేనే మరి భద్రం ||ఇల్లుంటేనే||

చరణం-2

ఇళ్ళ రకాలు ఎన్నెన్నో ఎన్నెన్నో
డాబా, గుడిసె, రేకుల ఇళ్ళు
ఇళ్ళ రకాలు ఎన్నెన్నో ఎన్నెన్నో
డేరా, గుడారం, పైపుల ఇళ్ళు ||ఇల్లుంటేనే||

చరణం-3

ఇళ్ళ రకాలు ఏవైనా
పై కప్పు నిర్మాణమే కీలకం
ఏటవాలుగా మరికొన్ని
బల్లలాగే చదునుగా ఇంకొన్ని ||ఇల్లుంటేనే||

# 22. ఊరికి పోదాం

1. విషయం : పరిసరాల విజ్ఞానము 2. తరగతి : 3వ

3. పాఠం పేరు : ఊరికి పోదాం 4. నిర్వహణ సమయం : 30 ని॥

6. బోధనాలక్ష్యాలు :-

విద్యార్థులు :

- ప్రయాణం అంటే ఏమిటో తెలుసుకుంటారు.
- వివిధ ప్రయాణ సాధనాలు మరియు ఆవశ్యకత గురించి తెలుసుకుంటారు.
- ప్రయాణించే దూరం, అవసరాన్నిబట్టి ఉపయోగించే వివిధ రకాల వాహనాల గురించి తెలుసుకుంటారు.
- ప్రయాణంలో ప్రమాదాలు నివారించడం గురించి తెలుసుకుంటారు.

6. బోధనాభ్యసన సామాగ్రి:-

- పాఠ్యపుస్తకం
- వివిధ ప్రయాణ సాధనాల చార్టు
- పాఠ్యపుస్తకంలోని 136 వ పేజీలోని చిత్రపటాల జిరాక్స్
- సుద్దముక్క
- **Fevistic (Gum)**

పై బోధనాభ్యసన సామాగ్రిని సిద్ధంగా ఉంచుకొని రేడియో టీచర్‌సూచనల కనుగుణముగా వినియోగించాలి.

ఆట -

కృత్యం:- ఈ కార్యక్రమంలో నిర్వహించబోయే కృత్యాల నిర్వహణపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలి.

- పాఠ్యపుస్తకంలోని 136వ పేజీలోని బొమ్మలను జిరాక్స్ తీసుకొని, వానిని చిత్రాలుగా కత్తిరించి, వాటిని మడత పెట్టవలెను.

- పాఠ్యపుస్తంలోని 135వ పేజీలోని విధముగా నల్లబల్లపై రోడ్డుమీద ప్రయాణించేవి, నీటిలో ప్రయాణించేవి, గాలిలో ప్రయాణించేవి అనే టేబుల్ ను గీయవలెను.
- విద్యార్థులను 3 గ్రూపులుగా చేయవలెను.
- మడిచి చీటీలను టేబుల్ పై ఉంచండి, ప్రక్కనే **Fevistic (Gum)** ఉంచండి.
- రేడియో నందు ఈల శబ్దం రాగానే గ్రూపులో విద్యార్థి వెళ్ళి టేబుల్‌పై నున్న చీటీని తీసి అది ఏ రకానికి చెందిన వాహనమో, నల్లబల్లపై ముందుగా మీరు వ్రాసిన టేబుల్ నందు అతికించాలి.
- రేడియో టీచర్ గీతక్క సూచనలు జాగ్రత్తగా వింటూ, విద్యార్థులు కృత్యం నందు ఉత్సాహంగా పాల్గొనేటట్లు చూడండి.
- ఈ విధముగా రేడియో టీచర్ సూచనలు పాటిస్తూ కృత్యం నిర్వహించవలెను.

ఆట :-

- ఆట పేరు “వలయం - వాహనం”.
- బస్సు, ఆటో, సైకిలు, ఓడ, నౌక, విమానం, హెలీకాప్టర్, ఎడ్లబండి చిత్రాలను చీటీలుగా మడచి పెట్టండి. వాటిని ఓ Box నందు ఉంచండి.
- విద్యార్థులను వలయంగా గుండ్రముగా కూర్చోబెట్టండి.
- ఒక విద్యార్థిని పిలవండి. ముందుగా మడచిన చిత్రాలనుంచిన Box ఇవ్వండి.
- రేడియోలో Music వస్తున్నంతసేపు చీటీలుంచిన Box పట్టుకున్న విద్యార్థి కూర్చున్న విద్యార్థుల వలయం చుట్టూ పరుగెత్తుతుండాలి.
- రేడియోలో Music ఆగినంతనే పరుగెత్తే విద్యార్థి పరుగు ఆపవలెను. ఎవరి ముందు విద్యార్థి నిలబడినాడో, ఆ విద్యార్థికి Box నుండి ఒక చీటీ ఇవ్వవలెను.
- చీటీ తీసుకొన్న విద్యార్థి, ఆ చీటీలోని వాహనం రోడ్డుపై వెళ్తుందా, గాలిలో వెళ్తుందా, నీటిలో వెళ్తుందో చెప్పాలి.
- రేడియో టీచర్ గీతక్క సూచనలను విద్యార్థులు సరిగా పాటించినట్లు చూడవలెను. ఆట నందు అందరి విద్యార్థులు ఉత్సాహముగా పాల్గొనునట్లు చూడవలెను.

ఈ విధముగా “వలయం - వాహనం” ఆట ఆడించవలెను.

**పాట:**

కార్యక్రమంలో ప్రసారమయ్యే పాటను చార్టుపై వ్రాసి స్పష్టంగా కనిపించేలా తరగతి గదిలో ప్రదర్శించాలి.

పల్లవి: బంధువుల ఇంటికి వెళ్ళాలన్నా
సరుకుల రవాణా చేయాలన్నా
ప్రయాణ సాధనం కావాలి
రవాణా మార్గం ఉండాలి ||2సార్లు ||

చరణం1: బస్సు, లారీ వెళ్ళేది రోడ్డుపైనే, రోడ్డుపైనే
చుక్ చుక్ రైలు నడిచేది పట్టాలపైనే, పట్టాలపైనే,
రెక్కల విమానం ఎగిరేది గాలిలో, ఆకాశంలో
చక్కని ఓడ నడిచేది జలమార్గంలో, జలమార్గంలో, ||బంధువులు||

చరణం2: మనం రోడ్డుపై నడవాలన్నా
రోడ్లపై వాహనం నడపాలన్నా
ట్రాఫిక్ నియమాలు పాటించాలి
ప్రమాదాల నివారణకు తోడ్పడాలి ||బంధువు

# 23.నీరు మన అవసరాలు

విషయము : పరిసరాల విజ్ఞానము

తరగతి : 3వ తరగతి

పాఠం : నీరు మన అవసరాలు

సమయము : 30 ని॥

బోధనా లక్ష్యములుః విద్యార్ధులు

- నీరు ఆవశ్యకతను గురించి తెలుసుకుంటారు
- నీటి వనరుల గురించి తెలుసుకుంటారు
- నీటి ఉపయోగాల గురించి తెలుసుకుంటారు
- త్రాగేనీరు శుభ్రత గురించి తెలుసుకుంటారు
- నీటిని పొదుపు చేయడం గురించి తెలుసుకుంటారు

బోధనాభ్యసన సామగ్రి

- చార్టు
- పాఠ్యపుస్తకం
- సుద్దముక్కలు
- గమ్
- స్కెచ్ పెన్‌లు

చార్టుపై వ్రాయవలసిన అంశములు

స్నానం చేయడం

నీళ్ళు తాగడం

బట్టలు ఉతకడం

ముఖం కడగడం

అన్నం వండడం

పప్పు వండడం

వరి పండించడం

మొక్కజొన్న పండించడం

ఏనుగు స్నానం చేయడం


కుక్క స్నానం చేయడం

కృత్యముః ఈ కార్యక్రమములో నిర్వహించబోయే కృత్యాల నిర్వహణపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలి.

- చార్టు తీసుకొని క్రింది విషయాలను వ్రాయండి.
  - స్నానం చేయడం
  - నీళ్ళు తాగడం
  - బట్టలు ఉతకడం
  - ముఖం కడగడం
  - అన్నం వండడం
  - పప్పు వండడం
  - వరి పండించడం
  - మొక్కజొన్న పండించడం
  - ఏనుగు స్నానం చేయడం
  - కుక్క స్నానం చేయడం
- విద్యార్థులను **A, B** అని రెండు గ్రూపులుగా చేయవలెను.
- చార్టును నల్లబల్లపై అంటించడం
- విద్యార్థులను రేడియో టీచర్ చెప్పే సూచనలు జాగ్రత్తగా వినమనండి. ఏ గ్రూపు వారిని జవాబు చెప్పమంటే ఆ గ్రూపు వారు సమాధానం చెప్పాలి. విద్యార్థులందరు పాల్గొనేటట్లు చూడవలెను. సరియైన సమాధానం చెప్పిన గ్రూపుకు 1 మార్కు కేటాయించవలెను.
- ఈ విధంగా కృత్యము నిర్వహించవలెను. విజేతలను అభినందించండి.

<u>ఆట</u>

'చెరువు గట్టు ఆట'




- తరగతిగదిలో మధ్య పెద్దవృత్తం గీయవలెను.

  వృత్తంలోపల 'చెరువు' అని వృత్తం బయట 'గట్టు' అని వ్రాయవలెను.
- విద్యార్థులను వృత్తంపై నిలబెట్టవలెను.

- రేడియోలో సంగీతం వస్తున్నంత సేపు విద్యార్థులందరు వృత్తంపై పరుగెడుతుండాలి.
- సంగీతం ఆగిన పిదప రేడియో టీచర్ గీతక్క సూచనలు అనుసరించి 'చెరువు' అంటే వృత్తం లోపలకు, 'గట్టు' అంటే బయటకు దూకాలి.
- రేడియో టీచర్ గీతక్క సూచనలను పాటించనివారు ఔటయినట్లు. వారిని ఆట నుండి తప్పించాలి. సూచనలు పాటించి సరిగా ఆడినవారిచే ఆట కొనసాగించవలె. ఇలా రేడియోలో సంగీతం వస్తున్నంతసేపు ఆట ఆడించి, విజేతలను అభినందించండి.

<u>పాట</u>

కార్యక్రమంలో ప్రసారమయ్యే పాటను చార్టుపై వ్రాసి స్పష్టంగా కనిపించేలా తరగతిగదిలో ప్రదర్శించాలి.

పల్లవి।।

పిల్లల్లారా - పాపల్లారా విషయం చెబుతా వింటారా!

చాలా పనులు చేయడానికి ముఖ్యమైనది నీరేరా! ।।2।।

చరణం।।

వంటలు వండాలంటే, మరి బట్టలు ఉతకాలంటే ।।2।।

స్నాన పానాలు చేయాలంటే అవసరమైనది నీరేరా ।।పిల్లలారా।।

పంటలు పండాలంటే మరి మంటలు ఆర్పాలంటే ।।2।।

జీవరాశుల మనుగడ కోసం ముఖ్యమైనది నీరేరా ।।పిల్లలారా।।

అవసరానికి మించి నీటిని వాడటమే - వద్దు

భావితరాలకు నీటిని దాయటమే - ముద్దు ।।పిల్లలారా।।

## 24. మూడంకెల సంఖ్యలను పోల్చడం

1. విషయం: గణితం | 2.తరగతి: 3వ తరగతి

3 పాఠం: మూడంకెల సంఖ్యలను పోల్చడం | 4. సమయం: 30నిమిషాలు

5. బోధనా లక్ష్యాలు : విద్యార్థులు :

- సంఖ్యలను విస్తరణ రూపంలో రాయగలరు.
- సంఖ్యలను స్థానవిలువల ఆధారంగా పోల్చగలరు.గుర్తులనుపయోగించి రాయగలరు.
- ఇవ్వబడిన సంఖ్యలను ఆరోహణ,అవరోహణ క్రమంలో రాయగలరు
- ఇచ్చిన అంకెలనుపయోగించి గరిష్ఠ మరియు కనిష్ఠ సంఖ్యలను తయారు చేయగలరు.

6. బోధనాభ్యసన సామాగ్రి :

- 0-9 సంఖ్యలు రాసిన ఫ్లాష్ కార్డులు (3 సెట్లు)
- మూడంకెల సంఖ్యలు రాసిన సంఖ్యా కార్డులు

7. కార్యక్రమంలో నిర్వహించవలసిన కృత్యాలపై అవగాహన :

ఎ. కృత్య నిర్వహణపై అవగాహన

బి. ఆట నిర్వహణపై అవగాహన

- ముందుగా 1నుండి 9 వరకు గల ఫ్లాష్ కార్డులను 3 సెట్లను సిద్ధంగా ఉంచుకోవాలి.
- తర్వాత 3 అంకెల సంఖ్యా కార్డులను సిద్ధంగా ఉంచుకోవాలి.
- తరగతిలోని పిల్లలందరిని గుండ్రంగా నిలబెట్టాలి.
- తర్వాత 1 నుండి 9 వరకు గల కార్డులను 3 సెట్లను గుండ్రంగా నిలబడిన పిలల్ల మధ్యలో ఉంచాలి.
- రేడియోలో మ్యూజిక్ ఆగిపోగానే పిల్లలు గుండ్రంగా తిరగాలి.
- తర్వాత పిల్లలూ వారి మధ్యలో ఉన్న ఫ్లాష్ కార్డులను ఒక్కో కార్డును ఒక్కో విద్యార్థి తీసుకోవాలి
- పిల్లలు రేడియో మ్యూజిక్ రాగానే ముందులాగే తిరగాలి. మ్యూజిక్ ఆగిపోగానే ముగ్గురు,ముగ్గురు జట్లుగా ఏర్పడాలి.
- జట్లుగా ఏర్పడిన ముగ్గురు పిల్లలు ఎత్తు ప్రకారం నిలబడాలి.

- తర్వాత టీచర్ రెండు గ్రూపులలోని పిల్లలచేతిలో ఉన్న కార్డులతోని సంఖ్యలను రెండింటినీ నల్లబల్ల వద్దకు వచ్చి నల్లబల్లపై రాయాలి.
- తర్వాత 3 వ గ్రూపులోని ఒక విద్యార్థి నల్లబల్ల వద్దకు వచ్చి నల్ల బల్లపై రాసిన సంఖ్యలలో పెద్ద సంఖ్యను గుర్తించాలి.
- తర్వాత వేరే గ్రూపులోని మరొక విద్యార్థిని పిలిచి నల్ల బల్లపై రాసిన సంఖ్యలలో పెద్ద సంఖ్యను గుర్తింపచేయాలి.
- తర్వాత టీచర్ రాసి ఉంచుకొన్న 3 అంకెల సంఖ్యకార్డులను ప్రతీ విద్యార్థికొకటి చొప్పున ఇవ్వాలి.
- తర్వాత విద్యార్థులను ముగ్గురు చొప్పున ఒక జట్టుగా చేయాలి.
- ముగ్గురు చొప్పున ఉన్న గ్రూపులో గల విద్యార్థుల దగ్గరలోఉన్న కార్డులలోని సంఖ్యలను చిన్న సంఖ్యనుండి పెద్ద సంఖ్య వరకు అమర్చాలి.
- తర్వాత పిల్లలూ ఎవరి కార్డును వారు తీసుకోవాలి. పిల్లల దగ్గర ఉన్న సంఖ్య కార్డు యొక్క విస్తరణ రూపం సంఖ్య కార్డు వెనుక వైపు ప్రతీ విద్యార్థి రాయాలి.
- సంఖ్యల విస్తరణ రూపం రాసిన తర్వాత ఒకరి కార్డును మరొకరికి ఇవ్వాలి.
- కార్డులలో రాసిన విస్తరణ రూపం సరిగా ఉందో లేదో పిల్లలందరూ చూసి సరిగా లేకుంటే సరి చేయాలి.
- తర్వాత టీచర్ పిల్లలూ రాసిన కార్డులను పరిశీలించి సరిగా రాసిన వారిని అభినందించి, రాయని వారికి కార్డులలోసరి చేసి చెప్పాలి.

కృత్యం :2 : కృత్య నిర్వహణపై అవగాహన:

- ముందుగా టీచర్ గణిత పాఠ్యపుస్తకం తీసుకోవాలి.
- తర్వాత పిల్లలందరూ గణిత పాఠ్యపుస్తకం, నోట్ బుక్, పెన్నును తీసుకొని సిద్ధంగా ఉండాలి.
- పిల్లందరూ గణిత పుస్తకంలోని 26 వ పేజిని తెరవాలి/తీయాలి తర్వాత టీచర్ కూడా 26 వ పేజిని తెరిచి అందులో 3 వ ప్రశ్నలోని ఉదహారణ 927-9వందలు + 2 పదులు + 7 ఒకట్లు అనే దానిని నల్ల బల్లపై రాయాలి.
- తర్వాత టీచర్ 3 వ ప్రశ్న (అ) లో గల సంఖ్యను 769 ను పుస్తకంలో ఇచ్చిన విధంగా నల్లబల్లపై రాయాలి.
- తర్వాత ఒక విద్యార్థిని పిలిచి నల్లబల్లపై రాసిన ఖాళీగళ్ళను పూరించాలి.
- తర్వాత 4 వ లెక్కలోని విస్తరణ రూపాలను పిల్లలందరూ నోటు పుస్తకాల్లో రాయాలి.
- టీచర్ పిల్లలూ ఎలా రాస్తున్నారో చూడాలి.
- తర్వాత టీచర్ 5 వ లెక్కలో ఇచ్చిన వాటిని నల్లబల్లపై రాయాలి.
- తర్వాత ప్రతి విద్యార్థి నల్లబల్ల వద్దకు వచ్చి నల్లబల్లపై చూపిన విధంగా సరైన సంఖ్యను సున్నాతో చుట్టాలి.
- సరిగా రాసిన వారిని అభినందించాలి.

- తర్వాత టీచర్ నల్లబల్లపై రేడియోలో చెప్పిన విధంగా సంఖ్యలను రాయాలి.
- ఒకటవ సంఖ్య (1) 276____________________________ 725
- రెండవ సంఖ్య (2) 137 ____________________________ 73
- నల్లబల్లపై రాసిన సంఖ్యలను పిల్లలూ వారి నోట్ పుస్తకాలలో రాసుకోవాలి.
- తర్వాత ఒక విద్యార్థిని పిలిచి రెండు సంఖ్యల మధ్యగల గీతలో ఎక్కువ తక్కువ గుర్తులను ఉంచాలి.
- రేడియో ప్రసార కార్యక్రమానంతరం గణిత పుస్తకంలోగల 28 వ పేజీలో ఉన్న 'ఇవి చేయడం'లోని అంశాలను పిల్లలతో చేయించాలి.

పాట

పల్లవి : భలే భలే సంఖ్యలు
తికమక పెట్టే సంఖ్యలు
ఏది పెద్దదో ! ఏది చిన్నదో !

చరణం : భలే భలే సంఖ్యలు
మూడంకెల సంఖ్యలు
ఏది పెద్దదో! ఏది చిన్నదో!
చెబుతారా కన్నా! //భలే భలే//

చరణం :2: వందల స్థానం పోల్చుకో !
పెద్దది ఏదో తెలుసుకో !
వందల స్థానం సమమైతే
పదుల స్థానం పోల్చుకో //భలే భలే//

చరణం 3: పదుల స్థానం సమమైతే
ఒకట్ల స్థానం పోల్చుకో
పెద్దది ఏదో ! చిన్నది ఏదో!
సులువుగా నీవు తేల్చుకో ! // భలే భలే//

# 25.తీసివేత (వ్యవకలనం)

1. విషయం: గణితం

2.తరగతి: 3వ తరగతి

3 పాఠం: తీసివేత (వ్యవకలనం)

4. సమయం: 30నిమిషాలు

5. బోధనా లక్ష్యాలు : విద్యార్థులు :

- రెండంకెల సంఖ్యల తీసివేత ప్రక్రియల ద్వారా సమస్యలను సాధించగలరు.
- మూడంకెల సంఖ్యల తీసివేత సమస్యలు సాధించగలరు.ఫలితాన్ని అంచనా వేయగలరు.
- స్థాన విలువల ఆధారంగా ఇచ్చిన సంఖ్యల బేధాన్ని (తీసివేత) కనుగొనగలరు.

6. బోధనాభ్యసన సామాగ్రి :

- 0-9 సంఖ్యలు రాసిన ఫ్లాష్ కార్డులు (3 సెట్లు)
- పాఠ్యపుస్తకం

7. కార్యక్రమంలో నిర్వహించవలసిన కృత్యాలపై అవగాహన :

ఎ. కృత్య నిర్వహణపై అవగాహన

బి. ఆట నిర్వహణపై అవగాహన

- ముందుగా పిల్లలందిని గుండ్రంగ కూర్చోబెట్టాలి.
- ముందుగా రేడియో టీచర్ ఒక సంఖ్య చెబుతారు. తరువాత ప్లస్ అనగానే ఐదు కలిపి వచ్చిన సమాధానం చెప్పాలి. మైనస్ అనగానే ఐదు తీసివేసి వచ్చిన జవాబు చెప్పాలి.
- తప్పుగా చెప్పిన వారు ఆట నుండి ఔట్ అయినట్లుగా భావించాలి.
- ముందుగా మామయ్య చెపుతుంటే రాజు,లతలు సమాధానాలు చెపుతారు.
- ముందుగా మామయ్య చెప్పే సంఖ్య వంద దానికి ప్లస్ అనగానే రాజు 105 అని చెపుతారు. తరవాత ప్లస్ అనగానే లత 110 అని చెపుతుంది.
- తరువాత మామయ్య మైనస్ అనగానే రాజు 105 అని ప్లస్ అనగానే లత 110 అని చెపుతుంది.
- తరవాత గుండ్రంగా కూర్చున్న తరగతి పిల్లలు ఆట ఆడాలి.

- రేడియో టీచర్ ముందుగా నూటయాభై అని సంఖ్య చెప్పగానే గుండ్రంగా కూర్చున్న పిల్లల లో నుండి ఒకరి నుండి మొదలు పెట్టి రేడియో టీచర్ ప్లస్ అనగానే **5** కలుపుతూ మైనస్ అనగానే **5** తీసివేస్తూ ఆడాలి.
- టీచర్ సరిగా చెప్పిన వారిని అభినందించాలి.

కృత్యం **:2** ఆట:

- తరగతిలోని పిల్లలందరిని రెండు సమాన గ్రూపులు చేయాలి.
- ముందుగా రాసిన రెండంకెల సంఖ్యల చిట్టీలను ఒక డబ్బాలో మూడంకెల సంఖ్యల చిట్టీలను మరొక డబ్బాలో వేయాలి.
- తరువాత మొదటి గ్రూపునుండి ఇద్దరు పిల్లలు వచ్చి రెండు డబ్బాల నుండి ఒక్కో చిట్టీ తీయాలి
- తీసిన చిట్టీల నుండి పెద్ద సంఖ్యను ముందుగా నల్లబల్లపై రాసి తరువాత చిన్న సంఖ్యను దానికింద రాయాలి.
- తరువాత రెండవ గ్రూపు వారిలో ఒక విద్యార్థి నల్లబల్ల వద్దకు వచ్చి అంతకు ముందు నల్లబల్లపై రాసిన సంఖ్యల తీసివేత చేయాలి.
- లెక్క సరిగా చేసిన వారికి ఒక పాయింట్ ఇవ్వాలి.
- తరువాత రెండవ గ్రూపు నుండి ఇద్దరు విద్యార్థులు రెండు డబ్బాల నుండి చిట్టీలు తీసి ఆ సంఖ్యలను నల్లబల్లపై రాయాలి.
- తరువాత మరొక గ్రూపు నుండి మరొక విద్యార్థి నల్లబల్ల వద్దకు వచ్చి ఇంతకు ముందు మాదిరిగా తీసివేత చేయాలి.
- సరిగా చేసిన వారికి ఒక పాయింట్ ఇవ్వాలి.
- రేడియో కార్యక్రమప్రసారానంతరం ఆటను కొనగాగించండి.

<u>పాట</u>

పల్లవి: తీసివేతయే వ్యవకలనం - వ్యవకలనముయే తీసివేత //2//

సమూహాలతో ఉన్న వస్తువుల భేదమెంతో తెలియాలంటే

పెద్ద సమూహాలలో సంఖ్యలో నుండి

చిన్న సముహము సంఖ్యను........ తీసేయడమే //తీసి//

నీ దగ్గర ఉన్న మొత్తము డబ్బా ఎంతో తెలుసూ.......

నీవు ఖర్చు చేసిన సొమ్ము ఎంతో ...... అది కూడా నీకు తెలుసూ.....

ఇప్పుడు మిగిలిన సొమ్మెంతట .... తెలియాలంటే .... తీసివేయడమే //తీసి///

తీసేయాలంటే .........

ఏ స్థానంలోని అంకెను
ఆ స్థానంలోని అంకె కిందనే వేయాలి

## 26. కూడిక

1. విషయం: గణితం 2.తరగతి: 3వ తరగతి

3 పాఠం:మూడంకెల సంఖ్యల కూడిక 4. సమయం: 30నిమిషాలు

5. బోధనా లక్ష్యాలు : విద్యార్థులు :

- మూడంకెల సంఖ్యలను అడ్డువరుస పద్ధతిలోను, నిలువు వరుస పద్ధతిలోను కూడగలరు.
- స్థాన విలువల ప్రకారం సంఖ్యల కూడిక చేయగలరు.కూడిక యొక్క ఫలితాన్ని అంచనా వేయగలరు.
- నిజజీవిత సందర్భాలలో కూడికను ఉపయోగించి సమస్యలను సాధించగలరు.

6. బోధనాభ్యసన సామాగ్రి :

- 0-9 వరకు సంఖ్యాకార్డులు మూడు సెట్లు
- గణిత పాఠ్యపుస్తకం
- గణిత సంకలన వాక్యరూపంలో ఉన్న ఫ్లాష్ కార్డులు (12)

7. కృత్యం :1

- రెండంకెల సంఖ్యల కార్డులు,మూడంకెల సంఖ్యల కార్డులు (ఫ్లాష్ కార్డులు)
- పిల్లలను రెండు జట్లుగా చేయండి.
- ఏదో ఒక జట్టులోని విద్యార్థిచే సంకలన వాక్య రూపంలోని ఫ్లాష్ కార్డు తీయమనాలి. అది రెండు గ్రూపుల వారికి చూపాలి.
- ముందుగా సమాధానం చెప్పిన వారికి పాయింట్ ... ఇలా ఆడించాలి.
- రేడియోలో వచ్చే సూచనలకు అనుగుణంగా ఒక్కొక్క విద్యార్థిచే ఫ్లాష్ కార్డులు తీయించడం,నల్లబల్లపై రాయించడం, కూడిక చేయించడం వరసగా చేయించాలి.
- పాఠ్యపుస్తకమును తెరిపించి 41 పేజీలోని లెక్కలను ఎలా చేయాలో వివరిస్తూ ఇంటిపనిగా ఇవ్వాలి.
- పిల్లలందరిచే పాటను పాడించాలి. పాట రాసిన చార్టును తరగతిలో ప్రదర్శించాలి.

### పాట

కూడికయే సంకలనం - సంకలనముయే కూడిక //2//
సమూహాలలో ఉన్న వస్తువుల మొత్తమెంతో చెప్పాలంటే

ఆ వస్తువుల సంఖ్యలనూ .... కలపడమే కూడిక //కూడిక యే//
ఉన్న వస్తువుల కంటె - ఎక్కువ వస్తువులున్నాయంటే
ఆ వస్తువుల సంఖ్య తెలియాలంటే -మొదటి వస్తువుల సంఖ్యకూ
ఎక్కువ ఉన్న వస్తువుల సంఖ్యను కలిపితే వచ్చేదే ఆ వస్తువుల సంఖ్య //కూడిక యే//

బాలుర సంఖ్య ఎంతో తెలుసూ..... బాలికలా సంఖ్యా తెలుసూ.....
బాల బాలికల మొత్తము ఎంతో తెలియాలంటే

రెండు సంఖ్యలను కలపడమే సమాధానం .... //కూడిక యే//

## 27. మూడంకెల సంఖ్యల పరిచయం స్థాన విలువలు

1. విషయం: గణితం　　2.తరగతి: 3వ తరగతి
3 పాఠం:మూడంకెల సంఖ్యల పరిచయం స్థాన విలువలు　　4. సమయం: 30నిమిషాలు

5. బోధనా లక్ష్యాలు : విద్యార్థులు :
- మూడంకెల సంఖ్యలు ఏర్పడుటను తెలుసుకుంటారు
- స్థాన విలువల ఆధారంగా మూడంకెల సంఖ్యలను చదువగలరు,రాయగలరు
- మూడంకెల సంఖ్యలలోని అంకెల యొక్క స్థాన విలువలను, సహజ విలువలను గుర్తిస్తారు
- అక్షరాలలో ఉన్న వాటిని సంఖ్యలలో, సంఖ్యలను అక్షరాలలో రాయగలరు.

6. బోధనాభ్యసన సామాగ్రి :
- 0-9 వరకు అంకెల ఫ్లాష్ కార్డులు మూడు సెట్లు,స్థాన విలువల చార్టు, చింత గింజలు, రాళ్ళు, జాలీ నోట్లు

7. కృత్యం/ఆట :(అ)
- విద్యార్థులను గుండ్రంగా నిలబెట్టాలి. మ్యూజిక్ స్టార్ట్ కాగానే గుండ్రంగా పరిగెత్తాలి మ్యూజిక్ ఆగగానే నలుగురి చొప్పున గ్రూపు అయ్యే విధంగా చూడాలి.
- రేడియో టీచర్ ఒక్కొక్క గ్రూపు విద్యార్థులను ప్రశ్న అడిగినప్పుడు ఆ గ్రూపు నుండి ఒకరిచే సమాధానం చెప్పించండి.
- రేడియో టీచర్ చెప్పిన వాటిని విద్యర్థులు నోటు బుక్కులలో సరిగా రాసారో లేదో చూడండి.

(ఆ)
- గణిత పాఠ్య పుస్తకంలోని 23 వ పేజీలో గల 2 వ లెక్కలోని అ నుండి ఊ వరకు గల లెక్కలను నల్ల బల్ల పై రాయండి
- రేడియో టీచర్ ఇచ్చిన సూచనల ఆధారంగా విద్యార్థులచే నల్ల బల్లపై రాసేలా చూడండి.

### పాట

విలువలు విలువలు విలువలు
గణితంలో అంకెల కున్నవి విలువలు
ప్రతి అంకెకు విలువలు రెండూ
అవి సహజ విలువ, స్థాన విలువలు　　// విలువలు//
ఆ అంకెకు ఆ అంకే చదివినపుడు
సహజంగా వచ్చు విలువ సహజ విలువరా　　//విలువలు//
ఆ అంకెను స్థానాల్లో చూపినపుడు
దాని విలువ మారడమే స్థాన విలువరా　　// విలువలు//
అంకె సహజ విలువ ఎన్నటికి మారదురా
అంకె విలువ స్థానంతో మారుచుండురా　　// విలువలు//

ఇంటి పని : టీచర్ పాఠ్య పుస్తకంలోని 20 వ పేజీలో గల 5 సమస్యను పూర్తి చేయండి.
పేజి 21 లోని 6 వ సమస్యలో ఇచ్చిన పట్టికను పూరించండి.

# 28.భాగహారం

1. విషయం: గణితం
2.తరగతి: 3వ తరగతి
3 పాఠం: భాగహారం
4. సమయం: 30నిమిషాలు

5. బోధనా లక్ష్యాలు : విద్యార్థులు :

- ఆవర్తన వ్యవకలనం ద్వారా భాగహార భావనను అవగాహన చేసుకొంటారు
- 'పంచడం' 'విభజించడం' నుండి భాగహార భావనను విస్తృతంగా అవగాహన పరుచుకుంటారు
- **2D/1D** కి సంబంధించిన భాగహార సమస్యలు సాధించగలరు.
- నిజ జీవిత సందర్భాలలో భాగహార సంబంధిత సమస్యలను సాధించగలరు.

6. బోధనాభ్యసన సామాగ్రి :

గణిత పాఠ్యపుస్తకం, డమ్మీ నోట్లు, చాక్లెట్లు, పువ్వులు, గోళీలు, బిస్కెట్లు

7. కృత్యం/ఆట :(అ)

- విద్యార్థులను నల్లబల్ల వద్ద గోడకు వరుసగా నిలబెట్టండి
- రేడియో టీచర్ అడిగిన ప్రశ్నలకు వచ్చే జవాబు ఆధారంగా కప్పలాగా అన్ని సార్లు ముందుకు దూకాలి.

(ఆ)

- విద్యార్థులను గుండ్రంగా నిలబెట్టాలి. వారి చుట్టూ ఒక గీత గీయండి.
- గీత చుట్టూఆ విద్యార్థులు పరిగెడుతూ ఉండాలి. మ్యూజిక్ ఆగగానే రేడియో టీచర్ చెప్పిన సంఖ్య ఆధారంగా గ్రూపులుగా ఏర్పడేటట్లు చూడాలి.
- ఇలా ఏర్పడిన గ్రూపులో ఎంత మంది విద్యార్థులున్నారో ఒక విద్యార్థిచే లెక్కింపచేయాలి.ఇదే విధంగా ఆట సాగించాలి.

(ఇ)

- టీచర్ విద్యార్థులను ఎ,బి,సి మూడు గ్రూపులుగా విభజించాలి
- రేడియో టీచర్ 3 ప్రశ్నలడుగుతుంది వాటికి ఏ గ్రూపువారు ముందు సమాధానం చెబుతారో వారిని అభినందించండి.

పాట

భాగహారం భాగహారం భాగహారం

గణిత ప్రక్రియలలో ముఖ్యమైనది భాగహారం //2//

ఇచ్చిన రాశులనన్నింటినీ

ఎక్కువ, తక్కువ కాకుండా

సమానంగా పంచడమే భాగహారం // భాగహారం//

ఇచ్చిన రాశులను

సమూహాలుగా విభజించి

సమూహంలో రాశులెన్నో

చెప్పడమే భాగహారం //భాగహారం//

రాశుల సంఖ్యను బట్టి

సమూహాలలో పంచితే

ఎన్ని సమూహాలేర్పడినాయే

చెప్పడమే భాగహారం // భాగహారం//

ఇంటి పని : టీచర్ పిల్లలకు 3 వ తరగతి గణిత పాఠ్యపుస్తకంలోని 87 వ పేజీలోని "ఇవి చేయండి" శీర్షికలోని 1,2,3,4 లెక్కలను ఇంటి పనిగా చేసుకొని రమ్మనండి. మరుసటి రోజు తప్పక సరిదిద్దండి

# 29.ఆకారాలు - ఆకృతులు

| | |
|---|---|
| 1. విషయం: గణితం | 2.తరగతి: 3వ తరగతి |
| 3 పాఠం: ఆకారాలు - ఆకృతులు | 4. సమయం: 30నిమిషాలు |

5. బోధనా లక్ష్యాలు : విద్యార్థులు :

- విద్యార్థులు వస్తువుల అంచుల వెంబడి ట్రేసింగ్ చేయడం ద్వారా ఏర్పడిన ఆకారాలను గుర్తించగలరు
- విద్యార్థులు కాగితపు మడతల ద్వారా ఏర్పడిన ఆకారాలను గుర్తించగలరు.
- విద్యార్థులు ద్విమితీయ ఆకారాలైన (రేఖీయ ఆకారాలు) దీర్ఘచతురస్రం,చతురస్రం,వృత్తం మరియు త్రిభుజములను గుర్తించగలరు, గీయ గలరు.
- విద్యార్థులు తమ నిత్యజీవితంలో చూసే వస్తువులను వాటి ఆకారాల పేర్లను గణిత భాషలో వ్యక్తీకరించగలరు.

6. బోధనాభ్యసన సామాగ్రి :

- పాత దినపత్రికలు
- కత్తెర
- చాక్ పీసు డబ్బా
- అగ్గి పెట్టె
- చేతిగాజులు
- రూపాయి నాణెం/డబ్బామూత
- చిన్న నోటుపుస్తకం మొ...

కృత్యం : 1

- గుండ్రని ఆకారంలోని వస్తువుల పేర్లను ఒక్కొక్క విద్యార్థిచే చెప్పించండి. వారు చెప్పే ఆకారాల పేర్లను నల్లబల్లపై రాయండి.
- నాలుగు మూలలు, నాలుగు అంచులు సమానంగా ఉన్న వస్తువుల పేర్లను పిల్లలతో చెప్పిస్తూ నల్లబల్లపై వాటి పేర్లను రాయండి.

- ఈ రోజు పిల్లలు ఏయే ఆకారాల గురించి తెలుసుకున్నారో పిల్లలతో చెప్పిస్తూ నల్లబల్లపై రాయండి.

కృత్యం : 2

- పిల్లలందర్నీ గోడ అంచుల వెంబడి, మీరు గీసిన వలయం వెంబడి మ్యూజిక్ వస్తున్నంతసేపు పరిగెత్తించండి. వారు పరిగెత్తిన ఆకారాల పేర్లను చెప్పించండి.
- రేడియో పాఠంలోని సూచనలకు అనుగుణంగా పిల్లలందరికీ పేపర్లు అందజేసి, మీరు కత్తిరించేది చూస్తూ వారిని కూడా కత్తిరించమనండి. మీరు మడత పెట్టినట్లుగా వారూ మడత పెట్టునట్లు చూడండి.
- ప్రతి జట్టులో సమానసంఖ్యలో ముగ్గురు విద్యార్థులు ఉండేటట్లు చేయండి. ప్రతి జట్టుకు 12 అగ్గిపుల్లలు ఇవ్వండి. పాఠ్యపుస్తకం పేజి నం. 7 లో ఇచ్చినట్లు అగ్గిపుల్లలతో ఆకారాలను అమర్చునట్లు చేయండి.

పాట

పరిసరాలలోని వస్తువులను చూడండి
వాటి ఆకారాలను పోల్చండి.
అందులోని గమ్మత్తులు ఎన్నో మీరు గమనించండి //పరిసరాలలోని//

పై నుండి చూస్తే ఒక లాగ - పక్క నుండి మరొకలాగ
ముందునుండి ఇంకొకలాగ -కనిపిస్తాయి వస్తువులు
చేతిగాజు గుండ్రం - తినే పళ్ళెమూ గుండ్రం
ఆడే బంతీ గుండ్రం -రూపాయి నాణెం గుండ్రం
ఇది ఒక రకపు ఆకారం - ఇది గుండ్రని ఆకారం //చేతి//
నీవు చదివే పుస్తకం చూడు -దానికి నాలుగు మూలలు
ఉన్నవి భుజాలు నాలుగు -ఎదురెదురున్నవి సమానం
క్యారం బోర్డు చూడు - దానికి మూలలు నాలుగు
భుజాలు ఉన్నవి నాలుగు - ఆ నాలుగు భుజాలు సమానం
జెండా దండలు చూడు - దానికి మూడు మూలలు
దీనికి భుజాలు మూడు -అవెలాగైనా ఉండొచ్చు.

# 30.గుణకారం

1. విషయం: గణితం 2.తరగతి: 3వ తరగతి
3 పాఠం: గుణకారం 4. సమయం: 30నిమిషాలు

5. బోధనా లక్ష్యాలు : విద్యార్థులు :

- గుణకార భావనకు అవగాహన పరచుకొని నిత్య జీవితంలో అవసరమయిన సందర్భాలలో వినియోగించగలరు.సమస్యలను సాధించగలరు.
- **2 digit x 1 digit , 3 digit x 1 digit** సంఖ్యలకు సంబంధించిన (ఒకేరేటులో పెరగడం, ఆవర్తన సంకలనం, నిలువు వరసలు, అడ్డు వరసలు, మొదలగు సందర్భాలలో) గుణకారం సమస్యలను పద్ధతి ప్రకారం సాధించగలరు.
- గుణకార సమస్యా సాధన సందర్భాలలో తగిన కారణములను తెలుపగలుగుతారు.

6. బోధనాభ్యసన సామాగ్రి : 3 వ తరగతి గణిత పాఠ్యపుస్తకం

(అ) : తరగతిలో మధ్యలో వీలైనంత పెద్దగా గుండ్రంగా గీత గీయాలి. మ్యూజిక్ తో పాటు పిల్లలు తరగతిలో గుండ్రంగా గీసిన గీత వెంబడి పరుగెతూ రేడియో టీచర్ సూచనల ప్రకారం **Bell Sound** రాగానే ఇద్దరు పిల్లలు చొప్పున వలయం మధ్యలో వచ్చి నిలబడాలి. రేడియో టీచర్ సూచనలకు అనుగుణంగ కృత్యం నిర్వహించాలి (గుణకార భావన, గుణకార గుర్తు అవగాహనకై)

(ఆ) 3 తరగతి గణిత పాఠ్యపుస్తకంలోని 6 వ పేజీలోని 'ఇవి చేయండి' శీర్షికలోని 'సమూహాలను కలపడం ద్వారా గుణకారం' ను అవగాహన పరచే కృత్యం (జట్లలో)

(ఇ) రేడియో టీచర్ సూచనల ప్రకారం **2 digit x 1 digit** గుణకార సమస్యలను పిల్లలచే (నల్లబల్లపై) చర్చింపజేస్తూ సాధింప జేయడం.

పాట

గణితం అంటే మాకిష్టం
లెక్కలు చేయుట భలే ఇష్టం
అందులోనా గుణకారం
చాలా చాలా ఇష్టం //గణితం అంటే//

ఒకే సంఖ్యను మళ్ళీ మళ్ళీ కూడితే
దానినే అంటామండీ ఆవర్తన సంకలనం
ఆవర్తన సంకలనమే గుణకారానికి మరోరూపం //గణితం అంటే//
సమాన సమూహాలను కలుపుతూ పోవడం
ఇదే ఇదే గుణకారం మొదటి లక్షణం
ఇచ్చిన రాశిని ఒకే రేటులో పెంచడమే మరో లక్షణం
ఇదే ఇదే గుణకారం గణితానికే ఇది మణిహారం //గణితం అంటే//

పెద్ద సంఖ్యల గుణకారం సులువుగా చేయడానికి
స్థాన విలువల ఆధారంగా రాసిమేము గుణిస్తాం
గుణకారం చేసేస్తాం, లబ్ధాలను చెప్పేస్తాం

ఇదే ఇదే గుణకారం గణితానికే ఇది మణిహారం //గణితం అంటే//

ఇంటి పని : **3** వ తరగతి గణిత పాఠ్యపుస్తకంలోని **75** వ పేజీలోని **"** ప్రయత్నించండి**"** శీర్షికలోని లెక్కలను ఇంటిపనిగా ఇచ్చి వ్యక్తిగతంగా సాధింప జేయండి. వాటిని మరుసరోజు సరిచూడండి.

## 31.దత్తాంశ నిర్వహణ

1. విషయం: గణితం | 2.తరగతి: 3వ తరగతి

3 పాఠం: దత్తాంశ నిర్వహణ | 4. సమయం: 30నిమిషాలు

5. బోధనా లక్ష్యాలు : విద్యార్థులు :

- నిత్య జీవితంలో సమాచారాన్ని సేకరించి దత్తాంశాన్ని నమోదు చేయగలరు. పట్టికలో నమోదు చేసి చూపగలరు.
- నమోదు చేసిన దత్తాంశాన్ని విశ్లేషించగలరు
- ఫలితాన్ని చెప్పగలరు/నిర్ణయాన్ని చేసి వ్యక్త పరచగలరు
- గణన చిహ్నాలతో సమాచారాన్ని చూపగలరు
- దత్తాంశాన్ని బొమ్మలు, చిత్ర పటాల్లో చూపించడం, వాటిని గురించి వివరించడం చేయగలరు.

6. బోధనాభ్యసన సామాగ్రి : 3 వ తరగతి గణిత పాఠ్యపుస్తకం

(అ) : పిల్లలను వలయంగా నిలబెట్టండి. రేడియో టీచర్ ఇచ్చే సూచనల ఆధారంగా పిల్లలను ప్రతిస్పందించమని చెప్పండి (ఉల్లాసం కోసం క్రీడ).

(ఆ) 3 వ తరగతి గణిత పాఠ్యపుస్తకంలోని 116 వ పేజీలోని జంతువుల బొమ్మలున్న పట్టిక ను పరిశీలించే కృత్యం.

తరగతి గదిలోని 10 మంది పిల్లలను ఆపిల్, అరటిపండు, బత్తాయి ఈ మూడింటిలో ఎవరెవరికి ఏది ఇష్టమో తెలుసుకొని పట్టికలో నమోదుచేసి (గణన చిహ్నాల ద్వారా) విశ్లేషణ చేసే విధంగా కృత్యం. రేడియో టీచర్ అడిగే ప్రశ్నలకు పిల్లలచే ప్రతిస్పందింపజేయడం చేయాలి.

(ఇ) పాఠ్యాంశబోధన నిర్వహిస్తున్న సమయంలో అవసరమైన సందర్భాలలో నల్లబల్లను పాఠ్యపుస్తకాన్ని తప్పక ఉపయోగించండి.

### పాట

ప్రతి రోజూ మనమెన్నో విషయాలను గమనిస్తాం
గమనించిన వాటిలో కావలసినవి గ్రహిస్తాం
దీనినే అంటాము “సమాచార సేకరణం

సమాచార సేకరణ్మే “దత్తాంశం”

దత్తాంశం వివరాన్ని

ఒక క్రమ పద్ధతిలో రాసుకొని

అందులోని విషయాన్ని రకరకాలుగా ఆలోచించి

ఫలితాన్ని చెప్పడం,అభిప్రాయం వ్యక్తపరచడం

దీన్నే అంటామండీ “దత్తాంశ నిర్వహణ”

దత్తాంశ నిర్వహణాన్ని అనేక రూపాల్లో చూపిస్తాం

ఇచ్చిన దత్తాంశాన్ని పట చిత్రంలో చూపిస్తాం

అదే దత్తాంశాన్ని గణన చిహ్నాలతో నమోదు చేస్తాం

ఇంటి పని : 3 వ తరగతి గణిత పాఠ్యపుస్తకంలోని 119 వ పేజీలోని “ మీకిష్టమైన” శీర్షికలోని సమస్యను పిల్లలచే సాధింపజేయడం, అందులో గణక చిహ్నాలతో పాటు పట చిత్రాన్ని కూడా తయారు చేయించడం.

# 32.కొలతలు (పొడవు, బరువు, పరిమాణం)

1. విషయం ః గణితం

2. తరగతిః 3వ

3. పాఠం పేరుః కొలతలు

4. నిర్వహణ సమయం ః 30 ని॥

5. బోధనా లక్ష్యాలుః

విద్యార్థులు :

- పొడవు, బరువు మరియు పరిమాణాలకు ప్రామాణిక కొలతలు అవసరమని గుర్తిస్తారు.
- పొడవు, బరువు మరియు పరిమాణాల ప్రామాణిక కొలతలైన సెం.మీ., కి.గ్రా. మరియు లీటర్లలో కొలవడంపై అవగాహన చేసుకోగలరు.
- టేబుల్, నల్లబల్లపై వస్తువుల పొడవులను సెం.మీ.లలో వివిధ వస్తువుల బరువులను కిలోగ్రాముల్లో ద్రవాల పరిమాణాలను లీటర్లలో అంచనా వేయగలరు.

*7. బోధనాభ్యసన సామాగ్రిః-* స్కేలు, పెన్సిల్, తూనిక రాళ్ళు, లీటరు పాత్రలు (1 లీ., 2 లీ.) జగ్గు, గ్లాసులు, బకెట్టు, త్రాసు

(అ)

- టీచర్ విద్యార్థులను **A, B, C, D** నాలుగు గ్రూపులుగా విభజించాలి.
- **Radio Teacher** పిలిచినపుడు ఒక్కొక్క గ్రూపు నుండి ఒక విద్యార్థిని పిలిచి, **Radio Teacher** చెప్పిన విధంగా నల్లబల్ల పొడవును జానతో కొలిపించాలి.
- తరువాత ప్రతి గ్రూపు నుండి ఒక విద్యార్థిని పిలిచి స్కేలు సహాయంతో నల్లబల్ల పొడవును కొలవమనాలి.
- జానతో, స్కేలుతో కొలవగా వచ్చిన విలువలను నల్లబల్లపై రాయాలి.

(ఆ)

- టీచర్ ఒక త్రాసు, ఒక కవరులో 1 కే.జి. మరొక కవరులో 1 కే.జి. కంటే తక్కువ ఉండేట్లు, మరొక కవరులో 1 కే.జి. కంటే ఎక్కువ గల వస్తువులను ఉంచండి.
- ఒక విద్యార్థిని ఏదైన ఒక కవరులో ఎంత బరువుందో అంచనా వేయమనండి తరువాత అదే కవరును త్రాసుతో కొలిచి అంచనా సరి అయినదా కాదా తెలుపమనండి

(ఇ) టీచర్ విద్యార్థుల మధ్య 1 బకెట్‌లో నీళ్ళు పెట్టండి, దాని దగ్గర ఒక మగ్గు, 1 లీ, 100 మి.లీ., 50 మి.లీ. బాటిల్‌లను ఉంచండి. విద్యార్థులను గుండ్రంగా కూర్చోబెట్టండి. **Radio Teacher** సూచనలు పాటిస్తూ కృత్యం నిర్వహించండి.

టీచర్ ఈ పాటను చార్టుపై రాసి తరగతిగదిలో ఉంచండి.

పాట

వినండి వినండి బాలల్లారా

మన గణితంలో గమ్మత్తులు

చొక్కా పొడవు కొలవాలన్నా

వస్తువు పొడవు కొలవాలన్నా

జాన, బెత్త, మూర సరికావన్నా

సెంటీమీటరు, మీటరులే ప్రమాణమన్నా ।।వినండి।।

బజారులో సరుకులు కొనాలన్నా

వాటితూకం సరిచూడాలన్నా

బరువు, తేలిక కాదన్నా తూకంతో సరిచూడన్నా

తూకానికి ప్రమాణం గ్రాము, కిలోగ్రాములన్నా ।।వినండి।।

పాలు నీరు కొలవాలన్నా

పెట్రోల్, డీజిల్ కొలవాలన్నా

కప్పు, గ్లాసు కాదన్నా

లీటరు దీనికి ప్రమాణమన్నా ।।వినండి।।

# 33.నిత్యజీవితంలో గణితం

1. విషయం ః గణితం
2. తరగతిః 3వ తరగతి
3. పాఠం పేరుః నిత్యజీవితంలో గణితం
4. నిర్వహణ సమయం ః 30 ని॥లు

5. బోధనా లక్ష్యాలు ః

విద్యార్థులు :

- నిత్యజీవితంలో వివిధ సందర్భాలలో గణితం ఉపయోగాన్ని గుర్తిస్తారు
- రోజువారీ పనులలో ఎదురయ్యే సమస్యలను చతుర్విధ ప్రక్రియ భావనలనుపయోగించి సాధించగలరు.
- పొడవు, పరిమాణం, బరువులకు సంబంధించిన అంశాలతో కూడిన నిత్యజీవిత సమస్యలను సాధించగలరు.
- డబ్బును లెక్కించడం, వస్తువుల ధరలకు బిల్లును తయారు చేయగలరు.

6. బోధనాభ్యసన సామాగ్రి

- పాఠ్యపుస్తకం

*కృత్యం-1*

- టీచర్! .. ఆటలో భాగంగా పిల్లలు **SIT – STAND** స కొత్త ఆట ఆడుదామామరి. ఆట ఆడే సమయంలో **'SIT'** అన్నప్పుడు నిల్చోవాలి, **'STAND"** అన్నప్పుడు కూర్చోవడం చేయాలి. సరిగా చేయని వాళ్ళను గుర్తించాలి. ఎన్నిసార్లు కూర్చోవడం, ఎన్నిసార్లు నిల్చోవడం చేస్తారో అడగండి..

కృత్యం -2

- పిల్లలను నాలుగు జట్లుగా చేయండి.
- ప్రతి గ్రూపునుండి ఒక్కరిని మాత్రమే అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పునట్లు చూడండి.
- పిల్లలు ధరల పట్టిక పూర్తి చేయునపుడు సహకరించండి.
- సరిగా చేసిన పిల్లలను అభినందిస్తూ ప్రోత్సహించండి.

మనము చేసే ప్రతి పనిలోనూ గణితం ఉంటుంది.

గణితం తెలిసిన వారందరికీ ఫలితం ఉంటుంది ॥2॥

మార్కెట్‌కెళ్ళి కూరగాయలు తెచ్చే సందర్భంలో

తీసుకున్న వాటిని ధరలను లెక్కించేటపుడు

నెలలో వాడిన పాలు ఎన్నో పరిమాణాన్ని లెక్కించి

పాలవాడికి చెల్లించాల్సిన సొమ్మెంతో చెప్పేటపుడు

గణితం ఉపయోగిస్తాం... గణితం ఉపయోగిస్తాం

బట్టలు కొనేటపుడు చెల్లించాల్సిన బిల్లుకు

బట్టలు కుట్టేటపుడు దర్జీతీసుకునే కొలతలకు

గణితాన్నే ఉపయోగిస్తా... గణితాన్నే ఉపయోగిస్తాం

పాఠశాలకు వెళ్ళే సమయం

పాఠశాలలో ఉండే సమయం

ఆడుకునే సమయం ఎంతో చెప్పాలంటే

గణితాన్నే ఉపయోగిస్తాం ... గణితాన్నే ఉపయోగిస్తాం.

## 34.కాలం (TIME)

1. విషయం ః గణితం
2. తరగతిః 3వ తరగతి
3. పాఠం పేరుః కాలం
4. నిర్వహణ సమయం ః 30 ని॥లు

*5. బోధనా లక్ష్యాలుః*

*విద్యార్థులు:*

- గడియారాన్ని చూసి గంటల్లో సమయాన్ని గుర్తించగలరు, చెప్పగలరు
- ఒక రోజు జరిగే ఘటనలను (రోజు వారీ ఘటనలను) కాలక్రమంగా వివరించగలరు
- క్యాలెండరును చూసి అందులో ప్రత్యేకమైన రోజును, తేదీలను గుర్తించగలరు.

*6. బోధనాభ్యాసన సామాగ్రి*

- నమూనా గడియారం
- మాసాల చక్రం
- క్యాలెండర్
- రోజువారీ కార్యక్రమాల చార్టు
- పాట చార్టు
- మాసాల కార్డులు, 1-12 వరకు నెంబర్ కార్డులు

కృత్యం ః1

- టీచర్! పిల్లలందరినీ తరగతిగదిలో గుండ్రంగా నిలుచోబెట్టండి.
- పిల్లలందరూ నడుముకు చేతులు పెట్టుకునేలా చూడండి.
- మాసం పేరు చెప్పినప్పుడు ముందుకు, వెనుకకు ఎలా దుముకాలో చూపండి.
- 31 రోజులున్న మాసం పేరు చెప్పినప్పుడు ముందుకు, 30 రోజులున్న మాసం పేరు చెప్పినప్పుడు వెనుకకు దూకాలి.
- పిల్లలు ఎలా దూకుతున్నారో పరిశీలిస్తూ, తప్పు చేసిన పిల్లలను ఆట నుండి తప్పించండి.
- బాగా ఆడి విజేతలుగా నిలచిన పిల్లలను చప్పట్లతో అభినందించండి.

కృత్యం : 2

- పిల్లలను 12 మంది చొప్పున రెండు జట్లుగా చేయండి (లేదా) పిల్లల సంఖ్యను బట్టి రెండు సమాన గ్రూపులు చేయండి.
- రెండు జట్ల విద్యార్థులను ఎదురెదురుగా కూర్చోబెట్టండి.
- మీరు సిద్ధం చేసుకున్న 1 నుండి 12 వరకు గల సంఖ్యా కార్డులను ఒక గ్రూపు వారికి, మాసాల పేర్లు ఉన్నకార్డులు మరొక గ్రూపు వారికి పంచండి.
- పిల్లలెవరెవరి వద్ద ఏ కార్డులున్నాయో అందరికీ కనిపించేట్లు పట్టుకునేలా చూడండి.
- నెల పేరు చెప్పినప్పుడు అది ఎన్నవ నెలనో ఆ నెంబరు గల కార్డువారు నిలబడడాన్ని, సంఖ్య చెప్పినప్పుడు ఆ సంఖ్య గల మాసం కార్డు ఉన్నవారు నిలబడడాన్ని పరిశీలించండి.
- తప్పుగా చేసిన విద్యార్థిని ఎదుటి జట్టులోకి పంపండి.
- నెలల పేర్లున్న జట్టు, నెంబర్లున్న జట్టులలో ఏ జట్టులో ఎక్కువ మంది ఉంటే వారిని గెలిచినట్లు అభినందించండి.

కృత్యం - 3

- టీచర్! మీరు తయారు చేసుకున్న నమూనా గడియారాన్ని ప్రదర్శించండి.
- ముల్లులను సరిచేస్తూ టైమెంత చూపబడుతుందో చెప్పండి. ముందుగానే సమయాన్ని చెప్పి ఆ సమయంలో ముల్లుల స్థానాలెక్కడ ఉంటాయో చూపండి.
- ఇద్దరిద్దరు పిల్లల చొప్పున పిలవండి. ఒక పిల్లవాడు నమూనా గడియారం పట్టుకోవాలి. రెండవ పిల్లవాడు టైమ్ చెప్పాలి. వెంటనే మొదటి పిల్లవాడు చెప్పిన టైముకు సరియగునట్లు ముల్లుల స్థానాలు అమర్చాలి.
- మొదటి పిల్లవాడు (నమూనా గడియారం పట్టుకున్నవాడు) ఈ సారి ముల్లులను మారుస్తాడు. మార్చిన ముల్లుల ఆధారంగా రెండవ పిల్లవాడు సమయమెంత సూచిస్తుందో చెప్పాలి.

## కాలం (TIME) - పాట

టీచర్! .... ముందుగా రాసిపెట్టుకున్న పాట - చార్టును పిల్లలందరికీ కనిపించేట్లు ప్రదర్శించండి.

పాట

టిక్ టిక్ టిక్ గడియారాన్ని

కాలాన్నే సూచిస్తాను

నాలో ఉన్నవి పన్నెండు

తిరిగే ముల్లులు రెండు

ఒకదానితో ఒకటి పోటీ పడును

గంటలను, నిమిషాలను సూచిస్తాయి

వీటి గమనమే లేకపోతే నేనే లేను

నేను లేకుంటే సమయాన్ని గణించడం కష్టం ||టిక్||

క్యాలెండర్‌నూ ... నేను క్యాలెండర్‌ను ||క్యా||


పండుగ లెప్పుడో తెలియాలంటే ..

సెలవులు ఎప్పుడో చూడాలంటే... ||పండుగ||

ఏ తేదీ ... ఏవారం ... అవునో

ఏ వారం .. ఏతేదీ ... అవునో ||ఏ తేది||

నేనే తెలిపెదనూ .... అందుకే ప్రతి ఇంట్లో ఉంటాను ||క్యాలెం||



విద్య మా హక్కు
సర్వ శిక్షా అభియాన్
అందరూ చదవాలి - అందరూ ఎదగాలి

# Distance Education Programme
# Sarva Shiksha Abhiyan, A.P., Hyderabad